జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 20, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





## తెలంగాణలో గ్రూప్ 2 పరీక్ష వాయిదా

- ఆగస్ట్ 7, 8 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు
- నిరుద్యోగుల డిమాండ్లు, ఆందోళనల నేపథ్యంలో పరీక్షలు వాయిదా
- డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి. షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్ట్ 7, 8 తేదీల్లో జరగాల్సి ఉంది. డిసెంబర్ నెలకు పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ లో టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే పలు కారణాల వల్ల పరీక్షల నిర్వహణ వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా పరీక్షలను డిసెంబర్‌కు మిగతా.. 2లో

## విజయశాంతి కథ పుట్టింది..

# తాడేపల్లిలో నేనా?

- విజయసాయిపై సొంత పార్టీలోనే కుట్ర జరుగుతోందా?
- తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతోనే విజయసాయిపై కుట్రకు ప్రాణం?
- ఎంపీలను బీజేపీలో చేర్పించే ప్రయత్నాలకు చెక్ పెట్టేందుకేనంటూ సోషల్‌మీడియాలో కథనాలు
- విజయసాయిపై ఆరోపణలను ఖండించని వైవి సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, సజ్జల
- జగన్ సహా అధికార ప్రతినిధుల మౌనవ్రతం వెనక వ్యూహమేమిటి?
- స్క్రీన్‌ప్లే స'కళా'వల్లభుడిదేనా?
- ఐదేళ్ల నుంచీ వారిద్దరి మధ్య కోల్డ్‌వార్
- మీడియాకు పోటీలు పడి మరీ లీకులు ఇచ్చిన వైనం
- విజయసాయి డీఎన్ఏ టెస్టు కోసం కోర్టుకెక్కనున్న శాంతి భర్త మదన్
- తాడేపల్లి పోలీసులకు విజయసాయిపై మదన్ ఫిర్యాదు
- అంతకుముందు హోంమంత్రిని కలిసిన మదన్
- కొత్త మలుపు తిరిగిన విజయశాంతి కథ



(మార్తి సుబ్రహ్మణ్యం)

వైసీపీలో మొన్నటివరకూ నెంబర్‌టూగా ఉన్న ఎంపి వేణుంబాక విజయసాయిరెడ్డిపై సొంత పార్టీలోనే కుట్ర జరుగుతోందా? దానికి తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులున్నాయా? అందుకే అధినేత జగన్ సహా, వైవి సుబ్బారెడ్డి-మిథున్‌రెడ్డి-సజ్జల, అధికార ప్రతినిధులు వ్యూహాత్మకమౌన పాటిస్తున్నారా? చిన్న విమర్శలు-ఆరోపణలపైనే ఆకాశం చిల్లుపడేంత అరిచి గోలపెట్టే మాజీ మంత్రులు, అధికార ప్రతినిధులు.. విజయ'శాంతి' ఎపిసోడ్‌పై, నోటికి తాళాలేసుకోవడానికి కారణమేమిటి?

అసలు తాడేపల్లి ఆశీస్సులతోనే ఈ విజయ'శాంతి' కథ నడిపిస్తున్నది, అప్పటి సలహాదారైన సకల 'కళా' వల్లభుడేనా? అందుకు ఓ అదృశ్యశక్తి సహకరిస్తోందా? అసలు విజయ సాయిని పార్టీ నుంచి పొమ్మనలేక, పొగబెట్టేందుకు రంగస్థలం సిద్ధమవుతోందా? అందుకే ఎవరూ మిగతా.. 2లో



## అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్

- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్‌పై నీతి ఆయోగ్‌తో చర్చించిన ముఖ్యమంత్రి

అమరావతి,మహానాడు:

అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ – 2047 కోసం విజన్ డాక్యుమెంట్‌పై నీతి ఆయోగ్‌తో చంద్రబాబు చర్చించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు.

వికసిత్ భారత్ –2047కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ తో చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ ప్రణాళికపై నీతి ఆయోగ్ సీఈవో, ప్రతినిధులు, నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్‌తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ప్రభుత్వాలు విజన్‌తో పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు, విజన్‌తో వచ్చిన ఫలితాలు మనం చూశాం. నేడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. వినూత్న ఆలోచనతో, టెక్నాలజీని ఉపయోగించుకుని పేదరికం లేని సమాజం సాధించాలి. అందుకు అనుగుణంగా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ విజన్ 2047 సిద్ధం చేయాలి. జనాభా సమతుల్యతపై లోతైన కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలి.

రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి. అమరా వతి, వైజాగ్ ఎఐ హబ్స్‌గా రూపొందించే విధంగా ప్రణా ళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రంలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో మిగతా.. 2లో

### తెలంగాణలో రైతు రుణమాఫీ

## చరిత్రలో గర్వించే రోజు

- ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణమాఫీ ఎందుకు చేయరు?
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి




అమరావతి, మహానాడు:

15 ఏళ్ళ క్రితం, ఒకే దఫాలో దేశవ్యాప్తంగా రుణమాఫీ చేసి అన్నదాత పట్ల ప్రేమ, వ్యవసాయం పట్ల నిబద్ధత చూపింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. మళ్ళీ నిన్న తెలంగాణలోని రేవంత్ రెడ్డి సారథ్యంలో, సోనియా, రాహుల్‌గాంధీ ఆలోచన, ఆదర్శాలకు అనుగుణంగా, ఇంకెప్పుడు అని వెక్కిరించే నోళ్లు మూస్తూ, కాంగ్రెస్ సర్కారు అందించిన రైతు రుణమాఫీ వరం చరిత్ర గర్వించే రోజు. రైతుల కళ్ళల్లో ఆనందం తిరిగి తీసుకువచ్చే క్షణం. మిగతా.. 2లో

### కోడికత్తి కేసు డుమ్మా కోసమే

## వినుకొండకు?

- శుక్రవారం ఎన్ఐఏ వాయిదాకు వెళ్లని జగన్
- దానికి డుమ్మా కొట్టి వినుకొండకు పయనం
- జగనుకు కోర్టుల మినహాయింపుల మేళా
- సీఎంగా లేకపోయినా కోర్టుకు వెళ్లరా?
- కోర్టుల దొడ్డమనసుపై విమర్శలు

9లో



జగన్‌కు రాజకీయాల్లో పెద్దగా పూర్వానుభవం లేకపోయినా.. 'ఇతర' విషయాల్లో మహా ముదురన్న కితాబు ఉంది. అంటే వ్యాపారాలు, కోర్టు వ్యవహారాలూ వంటివన్నమాట. అందుకే ఆయన దేశంలోని అందరి సీఎంలకంటే ధనవంతుడయ్యారు. పదేళ్ల నుంచి విజయవంతంగా బెయిల్‌పై తిరుగుతూ, ఒక్కసారి కూడా కోర్టు విచారణకు హాజరుకాకుండా దర్జాగా ఉన్నారు. అది ఆయనపై కోర్టులకు ఉన్న దొడ్డమనసన్నది మేధావుల ఉవాచ.

## నేడు హైదరాబాద్‌లో మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ రోడ్ షో


- మైనింగ్ రంగంలో మరింత అభివృద్ధి సాధనే లక్ష్యం
- మినరల్ ఈ-ఆక్షన్ బిడ్డర్స్‌ను వెల్లడించనున్న కేంద్రమంత్రి
- డీఎంఎఫ్ పోర్టల్‌ను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, మహానాడు:

ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకునేందుకు సృజనాత్మక విధానంలో ముందుకెళ్లడం, అంతర్జాతీయంగా అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అలవర్చుకోవడం తదితర అంశాల ద్వారా మైనింగ్ రంగంలో మరింత అభివృద్ధి సాధించే లక్ష్యంతో కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని బేగంపేటలో మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్ రోడ్‌షో జరగనుంది.

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇన్నోవేటివ్ మినరల్ మిగతా.. 2లో



## భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు

# సమీక్ష

- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులకు ఆదేశాలు

అమరావతి, మహానాడు:

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులతో మిగతా.. 2లో

## త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు

- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాం...
- ప్రీ స్కూల్స్‌గా అంగన్‌వాడీలు, నాలుగు నుంచి 12వ తరగతి వరకు సెమీరెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్లకు యోచన
- మార్పులకు విధాన పత్రం రూపొందించండి..
- యూనివర్సిటీ వీసీలు, బోధన, బోధనేతర సిబ్బందిని నియమిస్తాం...
- విద్యావేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:



రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగుపర్చడానికి త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వ కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతంపై చర్చించేందుకు విద్యా వేత్తలతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు. విద్యావ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం, టెట్ నిర్వహణ, ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహించాలని మిగతా.. 2లో




ఆర్థిక శాఖ అధికారులు, సిబ్బందికి శుక్రవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కమల్లు ప్రజాభావన్‌లో విందు ఏర్పాటు చేశారు. బడ్జెట్ నేపథ్యంలో అధికారులు, సిబ్బంది మానసిక ఒత్తిడికి గురి కాకుండా, సుహృద్భావ వాతావరణంలో పనిచేసుకోవాలన్న ఆలోచన తో విందు ఏర్పాటు చేశారు.



మా ఇంటిని కాపాడారు.... మీకు శతకోటి వందనాలయ్యా...

3లో



ప్రజల విన్నపాలపై వారం వారం సమీక్ష

6లో




మన లక్ష్యం 2029 ఎన్నికలు

8లో



షేమ్ టు షేమ్... అచ్చం అప్పటి లాగానే!

9లో




ఈనెల 22 నుండి అసెంబ్లీ సమావేశాలు

2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 20, జులై 2024

## అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నాం. ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి. రాష్ట్ర స్థాయి నుంచి మండల, కుటుంబస్థాయి వరకు ఒక యునిట్‌గా ప్రణాళికలు రచించాలి. అప్పుడే విజన్ డాక్యుమెంట్‌కు సార్థకత చేకూరుతుంది.

వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను తీసుకు రావడంతో పాటు, ప్రకృతికి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా విధానాలు ఉండాలి. సీమలో హార్టికల్చర్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తే రైతులు లబ్ధి పొందుతారు. రాష్ట్ర ప్రగతిలో కీలకమైన విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో అనూహ్య మార్పులు వస్తాయి...వాటికి అనుగుణంగా వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి. మానవ వనరుల విషయంలో నైపుణ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు సిలబస్ రూపొందించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

కొత్త టెక్నాలజీని, అవకాశాలను అందిపుచ్చుకునే విధానాలు విజన్ డాక్యుమెంట్‌లో ఉండాలన్నారు. సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఐఐటి, ఐఐఎం, ఐ.ఎస్.బీ వంటి సంస్థలు, మేధావులు, నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మారుమూల గ్రామంలో ఉన్న సామాన్య వ్యక్తికి కూడా ఫలితాలు అందేలా విజన్ ఉండాలని సిఎం అన్నారు.

రానున్న రోజుల్లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌పై మరిన్ని సమావేశాలు, సమాలోచనలు జరిపి...దాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి భావించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గ్రూప్ 2 పరీక్ష వాయిదా

(మొదటిపేజీ తరువాయి..)

వాయిదా వేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవానికి ఆగస్ట్ 7, 8 తేదీల్లోనే పరీక్షలను నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రక టించింది. అయితే పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్ట్ 5 వరకు ఉండటం... ఆ వెంటనే గ్రూప్-2 పరీక్షలు ఉండటంతో నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత వచ్చింది. నిరుద్యోగులు ఛలో సెక్రటేరియట్ తో పాటు పలు ధర్నాలు నిర్వహించారు. దీంతో, ప్రభుత్వం పరీక్షలను వాయిదా వేసింది.

## విజయశాంతి కథ పుట్టింది.. తాడేపల్లిలోనేనా?

(మొదటిపేజీ తరువాయి..)

ఆయనకు దన్నుగా నిలిచేందుకు భయపడుతున్నారా?... ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో ఒంటరివాడరయ్యారా? ఇదీ ఇప్పుడు వైసీపీ వర్గాల్లో హాట్‌టాపిక్.

వేణుంబాక విజయసాయిరెడ్డి. ఇది ఏపీ ప్రజలకు పరిచయం అవసరం లేని పేరు. ఐదేళ్ల జగన్ పాలనలో ఆయన సాగించిన హవా అది మరి. అప్పట్లో విశాఖలో ఆయన కత్తికి ఎదురులేదు. అయితే మధ్యలో ఆయన ప్రాధాన్యం తగ్గించడం-మళ్లీ కొనసాగించడం, ఇంకోసారి టచ్‌మీనాట్‌లా ఉంచడం, మరోసారి దూరంగా ఉన్న జిల్లాలకు పంపించడం లాంటివి చేసినా.. విజయసాయిరెడ్డి పడి.. లేస్తూనే ఉన్నారు. అలాంటి విజయసాయికి, అసిసెంట్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శాంతితో అక్రమ సంబంధం ఉందంటూ.. స్వయంగా ఆమె భర్త మదన్మోహన్ తెరపైకొచ్చి చేసిన యాగీ, విజయిసాయి పరువును రోడ్డును పడేసింది.

తాజాగా శాంతిభర్త మదన్మోహన్ హోంమంత్రి అనితను కలసి తనకు న్యాయం చేయాలని కోరారు. మళ్లీ శుక్రవారం తాడేపల్లి పోలీసుస్టేషన్‌కు వెళ్లి, తన భార్య బిడ్డకు తండ్రి ఎవరో తేల్చేందుకు డీఎన్ఏ పరీక్ష చేయించాలని ఫిర్యాదు చేశారు. వియసాయికి డీఎన్ఏ టెస్టు చేయించాలని తాను కోర్టును ఆశ్రయిస్తానని వెల్లడించారు. అంటే నోడో-రేపో మదన్‌మోహన్ ఆపని కూడా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి.

అయితే తనపై వచ్చిన ఆరోపణలకు రెంరోజులు ఆలస్యంగా స్పందించి, తెరపైకి వచ్చిన విజయసాయి.. తన ప్రతిష్ఠను మంటగలుపుతున్న కొన్ని మీడియా సంస్థలపె,ట్క పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రివిలేజ్ కమిటీ, మానవ హక్కుల కమిషన్, ఎస్సీఎస్టీ కమిషన్, ప్రెస్‌కౌన్సిల్, ఎడిటర్స్ గిల్డ్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అందులో భాగంగా మహాన్యూస్ వంశీకి, తాజాగా పరువునష్టం దావా నోటీసు పంపి ఒక అడుగు ముందుకేశారు.

ఇవన్నీ బాగానే ఉన్నప్పటికీ.. వైసీపీలో 40 రోజుల వరకూ చక్రం తిప్పిన విజయసాయి సమస్యల్లో ఉంటే, జగన్ నుంచి ఒక్క అధికార ప్రతినిధి కూడా స్పందించకపోవడంపై, పార్టీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. తాజా పరిణామాలు ఆయన పార్టీలో ఒంటరయ్యారన్న సంకేతాలు పంపిస్తున్నాయి. వైసీపీ కోసం.. జగన్ ఉన్నతి కోసం ఢిల్లీలో నానా అగచాట్లు పడి, విమర్శలు-ఆరోపణలు ఎదుర్కొన్న విజయసాయికి.. కనీసం జగన్ నుంచి కూడా మద్దతు లభించకపోవడమే రాజకీయవర్గాలను విస్మయపరుస్తోంది.

అయితే విజయసాయిరెడ్డికి పొగ పెట్టడానికి.. సహచర ఎంపీలతో కలసి బీజేపీలో చేరేందుకు వేసిన స్కెచ్, జగన్‌కు లీకవడమే ప్రధాన కారణమన్న కథనాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. అందుకే విజయసాయిని తప్పించి, తన చిన్నాన్న వైవి సుబ్బారెడ్డికి, రాజ్యసభ నాయకత్వం అప్పగించారన్నది సోషల్‌మీడియాలో కథనాల సారాంశం.

ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శాంతి ఎపిసోడ్‌ను.. జగన్‌కు దగ్గరైన నాటి సలహాదాయిన స'కళా'వల్లభుడే, వ్యూహాత్మకంగా తెరపైకి తెచ్చారన్నది అటు పార్టీ వర్గాలు-ఇటు సోషల్‌మీడియాలో జరుగుతున్న చర్చ. గతంలో సీఎంఓపై ఓ మీడియా సంస్థలో వచ్చిన వరస కథనాల వెనుక.. ఒకసారి విజయసాయి-మరోసారి స'కళా'వల్లభుడే కారణమని, అది ఆ ఇద్దరి మధ్య జరిగిన కోల్డ్‌వార్ ఫలితమేనన్నది అప్పట్లో జరిగిన మరో చర్చ. ఇప్పుడు విజయసాయిని బీజేపీ లింకు నుంచి కట్ చేసేందుకే, ఆయనపై అనైతిక ఆరోపణల వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారంటున్నారు.

నిజానికి పార్టీ ఓడిన తర్వాత స్వయంగా జగనే.. తన రాజకీయ భవితవ్యం కోసం , తన పార్టీ ఎంపీలను బీజేపీలోకి పంపించేందుకు ప్రణాళిక రచించారన్న ప్రచారం జరిగింది. అయితే దానికంటే ముందే విజయసాయి బీజేపీ నాయకత్వ, టచ్‌లోకి, తనతో సహా రాజ్యసభ ఎంపీలందరినీ.. బీజేపీలోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారన్న కథనాలు, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అది తెలిసిన తర్వాతనే జగన్.. తన పార్టీలో కీలకనేత విజయసాయిని, పక్కకు తప్పించడం ప్రారంభించారన్నది పార్టీవర్గాలు-సోషల్‌మీడియాలో జరుగుతున్న చర్చ.

విజయ'శాంతి' ఎపిసోడ్ తెరపైకి రాకముందు, మాజీ మంత్రులు రోజూ ప్రెస్‌మీట్లు పెట్టి, టీడీపీ సర్కారుపై విమర్శల వర్షం కురిపించారు. అయితే విజయసాయి ఎపిసోడ్ తెరపైకి వచ్చిన తర్వాత.. మాజీ మంత్రులు గానీ, అధికార ప్రతినిధులు గానీ విజయసాయి దన్నుకు రాకపోవడం ప్రస్తావనార్హం. పార్టీ ప్రెస్‌మీట్లలో ఎవరు ఏ అంశంపై మాట్లాడాలన్న అంశాన్ని, సహజంగా సజ్జల అనుమతితోనే నిర్ణయిస్తారు. అలాగని సజ్జల కూడా తన సహచర పార్టీ నేత విజయసాయికి మద్దతుగా మాట్లాడకపోవడం ఆశ్చర్యం. కనీసం జగన్.. విజయసాయికి మద్దతుగా ట్వీట్ కూడా చేయకపోవడంపై పార్టీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

## త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి..)

నిర్ణయించడం, పాఠశాలలు తెరిచిన రోజే పిల్లలందరికీ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందజేత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టిన విధానాన్ని ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, విద్యావేత్తలు ఇచ్చే మంచి సూచనలు స్వీకరిస్తామని తెలియజేశారు.

భేటీలో పాల్గొన్న ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, పి.ఎల్.విశ్వేశ్వరరావు, శాంతా సిన్హా, ఆల్డాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి విద్యా వ్యవస్థ బలోపేతానికి పలు సూచనలు చేయడంతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు.

అంగన్‌వాడీల్లో కార్యకర్తలకు బోధించే నైపుణ్యం ఉండడం లేదని, సరైన వసతులు లేవని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

వాటిని ప్రీ స్కూల్స్‌గా మార్చి వాలంటీర్లను తీసుకొని వారికి శిక్షణ ఇచ్చి పూర్వ ప్రాథమిక విద్యకు అవసరమైన శిక్షణ ఇచ్చేలా తీర్చిదిద్దాలనే యోచన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

మూడో తరగతి వరకు ప్రీస్కూల్‌లో బోధన అందేలా చూసి, నాలుగు నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆయా స్కూళ్లకు వెళ్లేందుకు విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం యోచన తమకు ఉందన్నారు.

పదేళ్లుగా యూనివర్సిటీల్లో బోధన సిబ్బంది నియామకం జరగలేదని, వీసీలు లేరని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీసీల నియామకానికి ఇప్పటికే సెర్చ్ కమిటీలు వేశామని, త్వరలోనే వీసీల నియామకం పూర్తవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.



డ్రగ్స్‌ను తరిమేద్దాం.. అంటూ.. సీనియర్ జర్నలిస్ట్ ఏ.కొండల్ గౌడ్ పాడిన పాట.. పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తెలంగాణ ప్రభుత్వ పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కోడూరు శ్రీనివాస్ రావు.



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సింకింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు ఆహ్వానించిన ఆలయ అర్చకులు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, తదితరులు...

## భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు సమీక్ష

(మొదటిపేజీ తరువాయి..)

సీఎం సమీక్ష నిర్వహించారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు.



భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులపై అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం అన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.

ఈ ఏడాదిలో ఇప్పటి వరకు సాదారణ వర్షపాతం 185 మి.మి గాను 244 మి.మి నమోదైందని, రాష్ట్రవ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైందని అన్నారు. 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయన్నారు. చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీనపడ్డాయి. వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే పనితీరు, సమర్థత బయటపడుతుందని... వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్‌గా పనిచేయాలన్నారు. వర్షాలు, వరదలు వచ్చిన తరువాత కాకుండా వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించగలుగుతామని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విషయంలో గతంలో ఉన్న వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని, మళ్లీ వాటిని యాక్టివేట్ చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అల్లూరి సీతారామ రాజు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్‌లో మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ రోడ్ షో

(మొదటిపేజీ తరువాయి..)

హంట్ టెక్నిక్స్‌ను తెలుసుకోవడం, అందుబాటులో ఉన్న జియో ఫిజికల్ డేటా ఆధారంగా మైనింగ్ పై మరింత అవగాహన పెంచుకోవడం, మైనింగ్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికత వినియోగం అంశాల వినియోగం తదితర అంశాలపై ఈ హ్యాకథాన్, రోడ్ షోలో వివరించనున్నారు.

ఈ కార్యక్రమం సందర్భంగా కేంద్రమంత్రి .. నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ఐవీఫ్) పోర్టల్‌ను ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా డీఎంఎఫ్ కు సంబంధించిన సంపూర్ణ సమాచారం ఈ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటుంది. 29 ఫిబ్రవరి, 2024 నాడు క్రిటికల్ మినరల్స్‌కు సంబంధించిన రెండో, మూడో విడత ఈ-ఆక్షన్ జరిగింది. శనివారం జరిగే కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ రెండు విడతల వేలంలో ప్రిఫర్డ్ బిడ్డర్స్ పేర్లను వెల్లడిస్తారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్‌చంద్ర దూబేతో పాటు తెలంగాణ రాష్ట్ర ఉన్నతాధికారులు, కేంద్ర ప్రభుత్వ గనుల శాఖ ఉన్నతాధికారులు.. మైనింగ్ రంగానికి సంబంధించిన ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు పాల్గొననున్నారు.

## తెలంగాణలో రైతు రుణమాఫీ చరిత్రలో గర్వించే రోజు

(మొదటిపేజీ తరువాయి..)

ఇది రాహుల్ గాంధీ ఎన్నికల వేళ చేసిన వాగ్దానం సాకారమైన రోజు. తెలంగాణ సర్కారుకు మనస్ఫూర్తిగా నా అభినందనలు అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ...

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి సర్కారును డిమాండ్ చేస్తున్నాం. రైతుల తలసరి అప్పులో, దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణమాఫీ ఎందుకు చెయ్యరు. సుమారు 2,45,554 రూపాయల రుణం ప్రతి రాష్ట్ర రైతు నెత్తి మీద కత్తిలా వేలాడుతోంది. గడచినా దశాబ్దంలో అటు కరువు, తుఫానులు, ఇటు పూర్తికాని ప్రాజెక్టులు, సర్కారు నిర్లక్ష్యం, వెరసి రాష్ట్ర వ్యవసాయం సర్వనాశనం అయిపోయింది.

డబుల్ ఇంజన్ సర్కారు నడుపుతున్న మీరు, కేంద్ర సాయంతో ఎందుకు రుణమాఫీ చేయకూడదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా చేసి ఉండేదని గర్వంగా చెప్పగలము. కూటమి సర్కారును అడుగుతున్నాం, రైతు రుణమాఫీ చేయండి, అన్ని విధాలుగా చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ రైతులకు చేయూతనివ్వండి. ఇది ఛాయిస్ కాకూడదు, బాధ్యతగా తీసుకోవాలని షర్మిల రెడ్డి పేర్కొన్నారు.

## ఈనెల 22 నుండి అసెంబ్లీ సమావేశాలు

- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి
- శాసన సభాపతి సిహెచ్.అయ్యన్నపాత్రుడు

అమరావతి,19 జూలై,మహానాడు:

ఈనెల 22వ తేదీ నుండి జరగనున్నఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ సమావేశాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు, శాసన సభాపతి సిహెచ్. అయ్యన్నపాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.

రానున్న అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా చేపట్టాల్సిన బందోబస్థు ఏర్పాట్లపై వారు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్ శాఖ అధికారులతో సమావేశమై చర్చిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు మరియు కొంతమంది శాసన మండలి సభ్యులు హాజరు కానున్న నేపధ్యంలో ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అసెంబ్లీ ప్రాంగణం అత్యంత ముఖ్యమైన సెక్యురుటీ జోన్ అని కావున ఎవరు బడితే వారు లోనికి ప్రవేశించకుండా, ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగని రీతిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమోరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెక్యురిటీ,ఇతర బందోబస్తు నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పోలీసు అధికారులు,సిబ్బందిని నియమించడం జరుగుతుందని కావున వారికి సకాలంలో తాగునీరు,ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు.వచ్చే అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22నుండి అసెంబ్లీ సమావేశాలు సుమారు




5రోజుల పాటు జరిగే అవకాశం ఉందని కావున సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో గ్యాలరీల్లో ప్లేకార్డులతో కొంతమంది ప్రవేశించిన సంఘటనలు చూశామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

అసెంబ్లీ గ్యాలరీల్లోకి ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు.అంతేగాక గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోనికి అనుమతించాలని అన్నారు.ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు,9మంది శాసన మండలి సభ్యులు రానున్నారని కావున వారిని గుర్తించేందుకు అసెంబ్లీ సిబ్బందని ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేకంగా నియమించాలని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు ఆదేశించారు.

అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి,మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.భద్రత విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని పోలీస్ శాఖ అధికారులను శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. ఈసమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర,శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్, గుంటూర్ రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి,గుంటూర్ ఎస్పి సతీష్ కుమార్,ఎస్పిఎఫ్ ఎస్పి యం.శంకర్ రావు,గుంటూరు అదనపు ఎస్పి శ్రీనివాసరావు, విజయవాడ డిసిపి చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యురిటీ అధికారి కె.కృష్ణమూర్తి,భద్రయ్య తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 20, జులై 2024





## వినతులతో టీడీపీ కార్యాలయానికి
# పోటెత్తిన అర్జీదారులు

- ప్రతి సమస్యను ఓపిగ్గా విన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు
- సమస్యలపై సంబంధిత ఎమ్మెల్యేలు, అధికారులకు ఫోన్ చేసి పరిష్కారానికి ఆదేశం
- భూ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసులపై అధికంగా వినతులు
- ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలు, పింఛన్ సమస్యలపై పలువురు నుండి వినతులు స్వీకరణ
- పార్టీకోసం పనిచేసిన నేతలు నామినేటెడ్ పదవుల కోసం వినతుల సమర్పణ
- ఇంకా వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలకు నేతలు విన్నపం
- వందల మంది అర్జీదారులు రాయలసీమ నుండి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి వినతి

**మంగళగిరి,**

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు ఆదేశానుసారం మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నేడు కూడా ప్రజల నుండి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వినతుల స్వీకరణ కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నేరుగా వారి నుండి వినతులను స్వీకరించారు. వెంటనే పరిష్కరించదగిన వినతులపై సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీదారుల సమస్యను తెలియజేసి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

ముఖ్యంగా భూ కబ్జాలు, అక్రమ కేసులు, నిరుద్యోగ సమస్యలు, ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలు, పింఛన్ సమస్యలు, ఇళ్ల సమస్యలు, వైసీపీ హయాంలో అక్రమంగా ఆపేసిన బిల్లులు, వైసీపీ పాలనలో తొలగించిన ఉద్యోగాలు, ఇంకా వైసీపీకి తొత్తులుగా పనిచేస్తున్న అధికారుల సమస్యలపై అర్జీలు పోటెత్తాయి. పలువురు వైద్య సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ ను అభ్యర్థించగా.. పార్టీ కోసం పనిచేసిన నాయకులు నామినేటెడ్ పదవుల ఆశిస్తూ పల్లా శ్రీనివాసరావుకు వినతులు అందించారు. అర్జీదారుల్లో రాయలసీమ నుండి వందల మంది వచ్చి వారి సమస్యలపై వినతులు అందించారు.

- నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన కాటసాని వెంకట రమణారెడ్డి తన భూసమస్యలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా వద్దకు తీసుకు వచ్చారు. తాము ముగ్గురు అన్నదమ్ములమని... తన సోదరుల భూమిని ఆన్ లైన్‌లో ఎక్కించి తన భూమిని ఆన్‌లైన్ చేయకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే పల్లా శ్రీనివాసరావు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలని కోరారు.
- పుట్టపర్తి నియోజకవర్గం దొనకోట మండలం, సుబ్బ రాయుపల్లె నుండి వచ్చిన వెంకటలక్ష్మీ తనకు ఎవరూ లేరని ఉండటానికి ఇల్లు కూడా లేదని కూలీ నాలి చేసుకుంటూ బ్రతుకుతున్న తానకు సాయం చేయాలని అభ్యర్థించింది. వెంటనే స్పందించిన పల్లా శ్రీనివాసరావు పుట్టపర్తి ఎమ్మెల్యేకు కాల్ చేసి ఆ మహిళకు ఒంటరి మహిళా పింఛన్‌తోపాటు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుండి సాయం చేయాలని ఆదేశించారు
- కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నుండి వచ్చిన షేక్ లియాజ్ తమ భూ సమస్యను పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ వైస్‌ఎంపీపీ ప్రోద్బలంతో అప్పటి ఎస్సై మల్లికార్జున రెడ్డి తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని వాటిని పరిష్కరించాలని కోరారు.
- తంబళ్లపల్లె నుండి 100 మంది టీడీపీ నాయకులు కార్య కర్తలు కేంద్ర కార్యాలయానికి వచ్చి... తమ సమస్యను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి విన్నవించారు. తమ నియోజక వర్గానికి ఇంఛార్జ్ ను నియమించాలని.. ఇంకా పెద్దిరెడ్డి ధ్వారకానాథ్ రెడ్డి, వైసీపీ నేతల కనుసన్నల్లో పనిచేస్తున్న అధికారులు సీఐ, ఎస్సై, MDO, MRO, సచివాలయ ఉద్యోగులను బదిలీ చేయాలని కోరారు.
- విదేశాల్లో డాక్టర్ చదువులు చదువుతూ.. కరోనా సమయంలో ఇండియాకు వచ్చిన తాము ఇంటర్న్‌షిప్ సమస్యను ఎదుర్కొంటున్నామని. తమ సమస్యను పరిష్కరించాలని పలువురు డాక్టర్లు కోరారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.
- తిరుపతి జిల్లా ఓజిలిలో ఎస్టీలు నిర్మించుకుంటున్న



ఇళ్లను వైసీపీ నేతలు అడ్డుకున్నారని ఆ సమస్య కోర్టులో ఉందని సమస్యను పరిష్కరించి నిరుపేద ఎస్టీలను ఆదుకోవాలని అక్కడి నుండి వచ్చిన అర్జీదారులు టీడీపీ రాష్ట్ర అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు
- కేరళలో ఇంటర్ చదివిన కారణంగా... ఏపీలో ఇంజనీరింగ్ చదవాలనుకుంటున్న తనకు ఫీజు రియంబర్స్ మెంట్ రావడంలేదని కదిరికి చెందిన అమృత వాణి తన సమస్యను పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వచ్చారు. ఆ సమస్య పరిష్కారానికి తాను కృషి చేస్తానని ఆమెకు పల్లా హామీ ఇచ్చారు.
- 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అయిన పలువురు అభ్యర్థులు తమ సమస్యను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. క్వాలిఫైడ్ అయిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని.. వెంటనే నియామకాలు చేపట్టి వారికి న్యాయం చేయాలని వారు కోరారు.
- 2018 లో పశుసఖీలుగా నియమితులై.. పాడి రైతులకు పశు వైద్యాధికారులకు అనుసంధాన కర్తలుగా పనిచేసిన ఉద్యోగులు 6,400 మందిని వైసీపీ అధికారంలోకి రాగానే తొలగించారని... అందులో ఎస్సీ, ఎస్టీలే అధికంగా ఉన్నారని తూర్పుగోదావరి నుండి వచ్చిన నల్లూరి పుష్పావతి, పల్లింట్ల కోటసత్యవతి పలువురు బాధితులు పల్లా ముందు వాపోయారు. వారిని వెంటనే యథా విధిగా కొనసాగించాలని కోరారు.
- కృష్ణా జిల్లా నాగాయలంక మండలం నంగెడ్డ గ్రామానికి చెందిన మరళీకృష్ణ తమ స్థలాన్ని పంచాయతీ సెక్రటరీతో కుమ్మక్కై ఆ ఊరిలో పలువురు ఆక్రమించుకుంటున్నారని.. తమ స్థల ఆక్రమణపై ప్రశ్నిస్తే.. దాడులకు వస్తున్నారని తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- నాగవంశం కమ్యునిటీకి చెందిన తాము బీసీ Dలో ఉన్నామని తమను బీసీ A లోకి మార్చాలని ఆ కమ్యునిటీకి చెందిన రాబిల్లి పైడి రాజు పల్లా శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు.

వినతులు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అర్జీదారులు సమస్యలన్నీ పరిష్కరిస్తామని.. అధికంగా భూ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసుల గురించి వినతులు వచ్చాయని... నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందని.. స్కిల్ సెన్సెస్ నిర్వహించి పరిశ్రమలతో పాటు ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు.. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తీసుకు రాబోతున్నామని తద్వార భూ సమస్యలు త్వరగా పరిస్కారం అవుతాయని తెలిపారు.

# ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి

- వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టీడీపీకి ఆపాదించడం సిగ్గుచేటు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాలవీరాంజనేయస్వామి

**అమరావతి, వెలగపూడి సచివాలయం:**

ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి. వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టిడిపికి ఆపాదించడం సిగ్గుచేటు. ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదు.

సొంత బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ టిడిపిపై తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ ది.వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనే.

వైసీపీ హయాంలో హతుడు రషీద్ నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవలపై నాడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేదా? నాడు జగన్ చేసిన పాపానికి మూల్యం ఒక వ్యక్తి నిండు ప్రాణం.

వైసీపీ హయాంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. నాడు ప్రతిపక్ష నేతల్ని బయట తిరగకుండా అడ్డుకున్న పిరికిపంద జగన్. గతంలో రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా బాధిత కుటుం



బాలను ప్రతిపక్ష నేతలు పరామర్శించకుండా పోలీసులు అడ్డుపెట్టుకొని జగన్ నియంతృత్వంగా వ్యవహరించారు.

కానీ నేడు టిడిపి పాలనలో జగన్ స్వేచ్ఛగా తన పర్యటనలు తాను చేసుకుంటున్నారు. టీడీపీ, వైసీపీ పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలి. జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలి, లేదంటే ప్రజలే జగన్‌ని శాశ్వతంగా రాజకీయాలు మానిపిస్తారు.

## మా ఇంటిని కాపాడారు....
# మీకు శతకోటి వందనాలయ్యా...

- లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు

**అమరావతి, మహానాడు:**

అయ్యా, మా ఇంటిని కాపాడారు... మీకు శతకోటి వందనాలయ్యా... అంటూ ఏలూరుకు చెందిన ఓ బాధితురాలు మంత్రి, యువనేత లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపింది. వివరాల్లోకి వెళితే..

తన ఇంటిని వైకాపా నేతలు కబ్జా చేశారంటూ బాధితురాలు శాంతి ఏలూరు యువగళంలో మంత్రి లోకేష్ కు సమస్య విన్నవించింది. అధికారంలోకి రాగానే ఇంటిని కబ్జా నుంచి విడిపిస్తానంటూ లోకేష్ ఆ బాధితురాలికి హామీ ఇచ్చారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. యువనేత లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్‌లో జూన్ 17న ఆ బాధితురాలు కలిసింది. ఏలూరుకు చెందిన అనూషను అలా చూడగానే గుర్తుపట్టి ఇక నీ సమస్య పరిష్కారమైపోయినట్లే అంటూ ధైర్యం చెప్పి పంపించారు.

ప్రజాదర్బార్‌లో నమోదైన ఫిర్యాదుపై ఎమ్మెల్యే బడేటి చంటి స్పందించి, అధికార యంత్రాంగం కదలడంతో నెలరోజుల్లోపే




కబ్జాకు గురైన ఆ ఇంటిని విడిపించారు. బాధితురాలు అనూషకు ఆ ఇంటిని అప్పగించారు. దీంతో అనూష, ఆమె తల్లి శుక్రవారం ఉండవల్లి వచ్చి మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పొదిలిలో స్వల్ప భూకంపం

**పొదిలి, మహానాడు:**

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో స్వల్పంగా భూమి కంపించింది. సుమారు రెండు సెకండ్ల పాటు కంపించి, శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. భయంతో ఇళ్ల నుంచి పరుగులు తీశారు. ఈ భూకంపం వల్ల పట్టణంలో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. పొదిలి పట్టణంలో సరైన నీటి వనరులు లేక భూకంపాలు సంభవిస్తున్నాయని డాక్టర్ షేక్ ఇమాంసా అన్నారు.




# ఎన్నాళ్లీ ఫేక్ బతుకు జగన్ రెడ్డి

- హత్యకు రాజకీయ రంగు సిగ్గు చేటు
- కోడికత్తి, వివేకా మర్డర్ పై చర్చకు సిద్ధమా?
- ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:**

వ్యక్తిగత కక్షలతో జరిగిన గొడవలకు రాజకీయ రంగు పులిమి వీరంగం చేస్తున్న జగన్ రెడ్డికి ఐదేళ్ల పాలనలో జరిగిన హత్యల పై చర్చకు సిద్ధమా అని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు సవాల్ చేశారు. ఎన్నికలకు ముందు కొడికత్తి, వివేకా హత్యల గురించి నానా యాగీ చేసి, చంద్రబాబు, లోకేష్‌పై నెట్టాడన్నారు. సొంత బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ టీడీపీ పై తప్పుడు ప్రచారం చేసాడని మండిపడ్డారు.

వినుకొండలో జరిగిన హత్యను కూడా టీడీపీపై నెట్టడానికి జగన్ సిగ్గుపడాలన్నారు. వైసీపీ హయాంలో హతుడు రషీద్, నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవలపై నాడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేది కాదన్నారు.



నాడు జగన్ రౌడీలను ప్రోత్సహించి హత్యలు చేయించి ఇప్పుడు నీతులు చెబుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి బతుకు మొత్తం అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు మాత్రమేనని అన్నారు.

2019 ఎన్నికల ముందు సానుభూతి కోసం బాబాయిని చంపి డ్రామాలాడారు, 2024 ఎన్నికల ముందు ఒక అమ్మాయి శవంతో రాజకీయం చేయబోయారు. ఇప్పుడు ఓటమిని ఓర్వలేక నిందలు,ఫేక్ ప్రచారాలకు దిగుతున్నార న్నారు. ఇలాంటి సిగ్గులేని రాజకీయాల్ని ప్రజలు సహించ ౕబోరని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో వందలాది మందిని వైసీపీ ముఠా హత్యలు చేస్తే ఎప్పుడూ బయటకు రాని జగన్ ఇప్పుడు శవ రాజకీయాల కోసం మాత్రమే బయటకు వచ్చారన్నారు. ఇలాంటి ఫేక్ రాజకీయం, ఫేక్ బతుకు అవసరమా జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే డా.చదలవాడ ప్రశ్నించారు.

# పులివర్తి నాని నటనకు నంది అవార్డు ఇవ్వాలి

- చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

**తిరుపతి, మహానాడు:**

నాని వ్యాపారాల కోసం నాతో పాటు, అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వాడుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు దగ్గర నన్ను విలన్‌గా చూపించి పదవులు పొందాలని చూస్తున్నారని, చంద్రబాబు నంది అవార్డు ఇస్తే పులివర్తి నాని నటన కు ఇవ్వాలని ఎద్దేవా చేశారు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఎన్నికల కౌంటింగ్ అనంతరం చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన దాడులపై మీడియాకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ నియోజకవర్గంలో గడిచిన 50 రోజుల్లో 34 మంది వైసీపీ నేతల పై దాడి చేసి ఆస్తులు ధ్వంసం చేశారని చెప్పారు. తాను 10 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని పై ఒక్క కేసు కూడా పెట్టలేదని నానికి చెందిన క్వారీ పై రైడ్ లు జరిగిన సమయంలో తాను మైనింగ్ శాఖ అధికారులకు ఫోన్ చేసి రైడ్ లు ఆపించానని గుర్తు చేశారు.

కౌంటింగ్ సమయంలో నాని నాటకాల కారణంగా ఎస్పీలు, డీఎస్పీ, సీఐలు సస్పెండ్ అయ్యి రోడ్డున పడ్డారని, ఇప్పుడు పోలీసుల సంఘం ఏం పీకుతొందని మండిపడ్డారు. ఓడిపోతే నా శవం చూస్తారని, ఇంటింటికీ వెళ్లి ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ చేసి గెలిచారని ఆరోపించారు.



4
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 20, జులై 2024

# పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ, మహానాడు:** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్అన్నారు. శుక్రవారం చల్లపల్లి బస్టాండ్ సెంటర్లో జన సేన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో మానవ సేవ, సమాజ సేవ చేయాలనే ఆలోచనతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, ఆయన ఎలాంటి స్వార్థ చింతన లేని గొప్ప నాయకుడని తెలిపారు. కల్మషం లేని పవన్ కళ్యాణ్ సారథ్యంలో పనిచేస్తున్న జన సైనికులు తెల్ల కాగితంలాంటి వారన్నారు. సమున్నత ఆశయాలతో సమాజాన్ని సంస్కరించాలనే అత్యున్నత భావనతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పవన్ కళ్యాణ్ అనునిత్యం అందించే ఆదేశాలను అనుసరించి జనసైనికులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు, కార్యకర్తల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత నమోదు ద్వారా వారికి బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలోనూ ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది కార్యకర్తల కుటుంబాలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలిచినట్లు గుర్తు చేశారు. తన సొంత డబ్బుతో వేల మంది రైతులు, కౌలు రైతుల కుటుంబాలను పవన్ కళ్యాణ్ ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారందరూ క్రియాశీలక సభ్యత్వాలు పొందాలని సూచించారు. క్రియాశీలక వాలంటీర్లు అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి అవనిగడ్డ నియోజకవర్గాన్ని ముందు వరసలో నిలపాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో అత్యధిక సంఖ్యలో నమోదయ్యే జనసేన పార్టీ సభ్యత్వాలే కొలమానంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసేందుకు కూటమిలో తగిన ప్రాధాన్యత పొందే అవకాశాన్ని జనసైనికులు దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా చల్లపల్లిలో గతంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసైనికుడు మెండు దొరబాబు సతీమణి మెండు జ్యోతికి తొలి సభ్యత్వాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అందించారు. చల్లపల్లిలో గతేడాది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి రవిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ, పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, సీనియర్ నాయకులు బాదర్ల లోలాక్షుడు, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, నాయకులు జీవీ తాతారావు, షేక్ నసీంఘోరి, పసుపులేటి రవికుమార్, అడపా రాంబాబు, అడపా రవి, గోళ్ళ ప్రసాద్, ఉరిమి మణికాంత్, యడ్లపల్లి లక్ష్మణరావు, పినిశెట్టి నిరంజన్, పసుపులేటి శ్రీను, రంజిత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం ఆరు రొట్టెలను వదలండి

- సీఎం నారా చంద్రబాబు నాయుడు

**నెల్లూరు,మహానాడు:** నెల్లూరులో రొట్టెల పండుగ అంగ రంగ వైభవంగా జరుగుతుంది. దీనికి జనాలు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నారు. దీనికి సుమారు 20 లక్షల మంది హాజరు అవుతారని అంచనా.

ఈ రొట్టెల పండుగను రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఈ రొట్టెల పండుగ వద్ద భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ధరసీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు నారాయణ, ఆనం, వేంరెడ్డి, ప్రసంతి రెడ్డి, కోటం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రొట్టెల పండుగ నిర్వహణకు 5 కోట్లు నిధులు విడుదల చేసిన ఏపీ సర్కార్. ఈ రొట్టెల పండుగకు అంతర్జాతీయ గుర్తింపు




తెస్తానని సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.



# పుకార్లు నమ్మొద్దు!

- గోదావరికి గండి పడలేదు... తాత్కాలిక రహదారి మాత్రమే దెబ్బతింది
- ప్రజల రక్షణ కోసం అన్ని ఏర్పాట్లు చేశాం
- కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్


**అమలాపురం, మహానాడు:** సామాజిక మాధ్యమాలు, ఎలక్ట్రానిక్ మీడియాలో గోదావరి నదికి గండి పడిందని వసున్న కథనాలలో ఎంత మాత్రం వాస్తవం లేదని, పుకార్లు నమ్మొద్దని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కేవలం నది పాయలో ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారి మాత్రమే కొట్టుకుపోయిందని గోదావరి నది గట్టుకు ఎటువంటి గండి పడలేదని ఆయన పేర్కొన్నారు.

పి గన్నవరం మండలం బూరుగులంక రేవు లో లంక గ్రామాల ప్రజల రాకపోకల కోసం వశిష్ట నదిపాయలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి గురువారం వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఇది నది పాయలో ఇసుక, మట్టితో ఏర్పాటు చేసిన రహదారి కావున ప్రతి సంవత్సరం ధవళేశ్వరం బ్యారేజీ నుంచి లక్ష క్యూసెక్కుల వరద నీరు కిందకు విడుదల చేసినప్పుడు ఆ తాత్కాలిక రహదారి కొట్టుకుపోవడం సర్వసాధారణం. ప్రతి సంవత్సరం ఊడిమూడిలంక, జి పెదపూడి లంక, అరిగెల వారి పేట బూరుగులంక గ్రామాల ప్రజలు రాకపోకలు వరదల సీజన్ తగ్గేవరకు పడవలపైనే సాగిస్తుంటారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి వశిష్ట నదిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు వచ్చే ఏడాది నాటికి పూర్తి కానున్నాయి. ఈ నాలుగు లంక గ్రామాల్లో అధికారిక లెక్కల ప్రకారం 2319 మంది ప్రజలు నివసిస్తున్నారు. తాత్కాలిక రహదారి కొట్టుకు పోవడంతో ఈ నాలుగు లంక గ్రామాల్లో నివసించే ప్రజల రాక పోకలకు 4 మెకనైజ్డ్ పడవలు, లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు, ప్రజల భద్రతకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురితమవుతున్న వార్తలను చూసి భయభ్రాంతులకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మాట నిలబెట్టుకునే పార్టీ మాది

- రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నం
- ఆధార్ అప్‌డేట్ కానందుకే కొందరికి రుణమాఫీ కాలే
- మాజీ ఎంపి వి.హన్మంతరావు



**మెదక్,మహానాడు:** కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మాట నిలబెట్టుకునే అలవాటు ఉందని, అందుకే ఇన్ని దశాబ్దాలు ప్రజల గుండెల్లో ఉందని మాజీ ఎంపి వి.హన్మంతరావు వ్యాఖ్యా నించారు. రాహుల్-ప్రియాంక సమ క్షంలో ఇచ్చిన రైతురుణమాఫీ అమలుచేసి, రైతులరుణం తీర్చుకున్నామన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా, ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు రుణమాఫీ చేశామన్నారు. రైతు కష్టాలు దేశంలో ఒక్క కాంగ్రెస్‌కే తెలుసునని వీహెచ్ మీడియా వద్ద వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా వి.హనుమంతరావు ఏమన్నారంటే.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కల్చర్ మాది. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపిస్తున్నాం. తొందరలోనే 6గ్యారంటీలను అమలు చేస్తాం. ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోకపోవడం వల్లే కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు మాఫీ కాని అర్హులైన రైతులను గుర్తించి మాఫీ అయ్యేలా చూడాలి.

ఆగస్టు 15లోగా అందరికీ రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తాం. ఆనాడు యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా ఉన్నప్పుడు రూ.70వేల కోట్లు మాఫీ చేసాం. కేసీఆర్ దళిత సీఎం అని చెప్పి ఎస్సీలను మోసం చేస్తే, మేము బట్టి విక్ర మార్కను డిప్యూటీ ముఖ్యమంత్రిగా చేసి వారి ఆత్మ గౌరవాన్ని పెంచాం.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. మేము 7నెలల్లోనే ఉద్యోగాల భర్తీ మొదలుపెట్టాం. తెలంగాణ రైతులు ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మవద్దు. కేంద్రంలో మోడీ కూడా రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేశారు. 25కోట్ల మందికి సహాయం చేశానని చెప్పుకుంటున్న మోడీ, ఎవరికి చేశారో బయటపెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఉక్కు, స్పెషల్ స్టేటస్ కోసం మేము కూడా పోరాడుతాం.

# రైతుబంధు డబ్బుతో రుణమాఫీ!

- కాంగ్రెస్ సర్కార్ అన్నదాతలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణలో రైతుల పంట రుణాల మాఫీ ప్రక్రియను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించింది. మూడు దఫాలుగా.. చేయనున్న ఈ రుణమాఫీని ఆగస్టు 15 లోపు ప్రభుత్వం పూర్తి చేసేందుకు ప్రణాళికలు రచించింది. ఇందులో భాగంగా.. ఈ రోజు లక్ష రూపాయల మేర రుణాలు ఉన్న రైతుల అకౌంట్లతో డబ్బు జమ చేసింది. ఈ క్రమంలో.. రైతులంతా ఆనందం వ్యక్తం చేస్తుండగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాత్రం కీలక వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ పేరుతో.. మరోసారి రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు.

రైతు రుణమాఫీ అని రేవంత్ రెడ్డి సర్కార్ అన్నదాతలను మోసం చేస్తోందని కేటీఆర్ తెలిపారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల్లో నుంచే 7000 కోట్లను రుణమాఫీకి మళ్లించారని ఆరోపించారు. హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి.. రుణమాఫీ చేస్తున్నామంటూ పోజులు కొడుతున్నారంటూ కేటీఆర్ పేర్కొన్నారు. 40 లక్షలకు పైగా రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా



ఎంపిక చేస్తారంటూ కేటీఆర్ నిలదీశారు.

2014, 2018లో కేసీఆర్ సర్కార్ చేసిన రుణమాఫీతో పోలిస్తే.. రేవంత్ రెడ్డి సర్కారులో కేవలం పావు వంతు రైతులకే అర్హతనా అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి 16 వేల 144 కోట్లు వెచ్చించి సుమారు 35 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చిందని పేర్కొన్నారు. ఇక.. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి 19 వేల198 కోట్లు అంచనా కాగా.. మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా.. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలన్ని వెంటనే మాఫీ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కామంతో విజయసాయిరెడ్డి, డబ్బు మదంతో పేర్ని నాని...

- కన్ను మిన్ను కానరాకుండా మాట్లాడుతున్నారు
- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మహానాడు:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విజయసాయికి పిచ్చి పట్టిందని ఆయన అన్నారు. ప్రెస్ మీట్ కు వచ్చిన విలేకరులను 'ఒరేయ్, ఏరా' అని అనడం సిగ్గు పడాల్సిన విషయమని చెప్పారు. ఆయనపై వచ్చిన విమర్శలకు సమాధానాలు ఇవ్వకుండా... మీడియా ప్రతినిధులను కించపరుస్తూ మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు.

విజయసాయిరెడ్డి తప్పులు చేశారని... ఆ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నాడని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మీడియా సంస్థల యాజ మాన్యాలు, విలేకరులపై ఆయన చేసిన విమర్శలకు...



భవిష్యత్తులో మూల్యం చెల్లించుకుంటారన్నారు. కామంతో విజయసాయిరెడ్డి, డబ్బు మదంతో పేర్ని నాని కళ్లు మూసుకు పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. విచారణ జరిపి త్వరలోనే అన్ని లెక్కలు తేలుస్తామని చెప్పారు.

# అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వరద ఉధృతి నేపథ్యంలో అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్లు అందుబాటులో ఉండి తగిన చర్యలు తీసుకుంటూ ప్రజలకు సేవలందించా లన్నారు. వర్షాల వల్ల వచ్చే వ్యాధులు నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికార యంత్రాంగం అప్రమత్తం చేయాలి. మారిన వాతావరణం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలతో ప్రజా జీవనం స్తంభించింది. ఈ కారణంగా రెవెన్యూ, పోలీసు శాఖలు 24 గంటలూ సేవలం దిస్తున్నారు. ప్రజలు ఎప్పటి



కప్పుడు అధికార యంత్రాంగానికి కూడా సమాచారం అందించాలన్నారు. అధికారులకు సమాచారం రాగానే వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# టీడీపీ హయాంలోనే పేదలకు ఇళ్లు

- మంత్రి టీజీ.భరత్

**కర్నూలు,మహానాడు:** గత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చోటు చేసుకోలేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్ అన్నారు. కర్నూలులోని టిడ్కో గృహ సముదాయల వద్ద నిర్మించనున్న మహిళామార్టు భవనానికి మంత్రి స్థానిక ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి ప్రారంభించారు. తెలుగు దేశం పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు టిడ్కో గృహాలు దాదాపు పూర్తి చేసిన చిన్నచిన్న పనులు పూర్తిచేయ్యలేక లబ్దిదారులకు ఇవ్వలేదని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టిడ్కో గృహాలు అభివృద్ధి చేసి త్వరలో లబ్దిదారులకు ఇస్తామని ఆయన అన్నారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 20, జూలై 2024


# జగన్‌కు భద్రత తగ్గించలేదు

- వైసీపీ నేతల ప్రచారంపై ప్రభుత్వ ఖండన

విజయవాడ,మహానాడు:

మాజీ ముఖ్యమంత్రి, విపక్షనేత జగన్‌కు ప్రభుత్వ భద్రత తగ్గించారని, ఆయనకు సమకూర్చిన వాహనాలు కూడా పని చేయడం లేదంటూ వైసీపీ నేతలు చేస్తున్నవన్నీ దుష్ప్రచారమేనని ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది.

ఎస్ఆర్‌సీ 2024సి నిబంధనల మేరకు మాజీ ముఖ్యమంత్రి భద్రతను Z+ శ్రేణిలో కల్పించాలని ఉన్నది. దానిని అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయి, అలాగే అదనపు ఆక్టోపస్, ఎపిఎస్పి మొదలైన హంగు ఆర్భాటాల స్థానంలో.. Z+ కేటగరీకి పరిమితం చేయడమైనది.

Z+ కేటగిరీ ప్రకారం, బీఆర్ కార్‌ను అందించాలి. మాజీ ముఖ్యమంత్రికి టాటా సఫారి బీఆర్ కార్ కేటాయించారు. విజయవాడలో టాటా సఫారి బీఆర్ కార్లు లేవు కాబట్టి, విజయనగరం పూల్‌లో లభ్యమైన బీఆర్ కార్‌ను కేటాయించారు. దాని





రిజిస్ట్రేషన్ నంబర్ ఎపి 39 పి 0014 మరియు 2018 మోడల్. ఇది మంచి కండీషన్లో వున్నది. అలాగే అందుబాటులో ఉన్న టాటా సఫారి బీఆర్ కార్లలో ఉత్తమమైనది.

కేటాయించిన ఆ వాహనాన్ని డ్రైవర్ రాత్రి 11:30 విజయనగరంలో స్టార్ట్ చేసి, ఉదయం 8:45 తాడేపల్లి చేరుకున్నాడు. విజయనగరం నుండి తాడేపల్లి వరకు ప్రయాణించిన ఆ కారు, డ్రైవరుకు ఎలాంటి ఇబ్బందినీ కలగజేయకుండా గమ్యస్థానం చేర్చింది, సకాలంలో మొదట మాజీ ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది ఐఎస్‌డబల్యూ అధికారులను సంప్రదించి, టాటా సఫారి బీఆర్ కారు బదులుగా టయోటా ఫార్చునర్ బీఆర్ లేదా ప్రడో కార్ కోసం అభ్యర్థించారు. మరే ప్రత్యామ్నాయం లేనందున, మాజీ ముఖ్యమంత్రి తాడేపల్లిలోని తన నివాసం నుండి అదే టాటా సఫారి బీఆర్ కారులో ఉదయం 10:05 గంటలకి బయలుదేరారు.

ప్రయాణం మొదలెట్టిన 10 నిమిషాల వెంటనే, మాజీ ముఖ్యమంత్రి తన స్వంత టయోటా ఫార్చునర్ కారులోకి మారారు. కానీ కారు మంచి కండీషన్లోనే వున్నది, ఎలాంటి బ్రేక్ డౌన్ అవ్వలేదు. వర్షం కారణంగా, కారులో అద్దాలపై ఫాగ్ ఏర్పడటంతో, మాజీ ముఖ్యమంత్రి రూపం, కారు బయట వున్నవారికి కనిపించలేదు.

మాజీ ముఖ్యమంత్రికి ల్యాండ్ క్రూజర్ ప్రడో బీఆర్ కారు అలవాటై వుండటం వలన, ఈ కారులో ప్రయాణించడం ఆయనకు కాస్తా అసౌకర్యం అనిపించి వుండవచ్చు, ఇది కారు మార్చడానికి కారణం అయ్యింది. కారు బ్రేక్ డౌన్ అయింది అనే ఆరోపణ అబద్ధం.

అదే టాటా సఫారి బీఆర్ కారు మాజీ ముఖ్యమంత్రిని అనుసరిస్తూ ప్రయాణించింది. మరోవైపు, ఏదైనా అత్యవసర పరిస్థితుల కోసం మరో టాటా సఫారి బీఆర్ కారును, తిరుపతి నుండి విజయవాడకు తెప్పిస్తున్నారు.



# గ్రూప్-2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలిస్తాం

- ఓవర్ లాపింగ్ లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తాం
- బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి.. కేసుల పాలైతే మీరే నష్టపోతారు.
- గ్రూప్ 2 అభ్యర్థులతో సచివాలయంలో సమావేశ మైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబర్ చివరి వారానికి గ్రూప్ 2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలించాలంటూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేసిన డిప్యూటీ సీఎం

హైదరాబాద్,మహానాడు:

గ్రూప్-2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలిస్తాం. డిసెంబర్ చివరి వారంలో నిర్వహణకు సాధ్యా సాధ్యులపై అధికారులతో చర్చిస్తాం.మూడు నెలల కాలంలోనే 54 వేల ఉద్యోగాలకు మోక్షం కల్పించాం. ఉద్యోగ ఖాళీలు వెతికి జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తాం, ఓవర్ లాపింగ్ లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తాం.

రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం.గత ప్రభుత్వం మొదటి పది సంవత్సరాల్లో ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే లక్షలాది కుటుంబాలు స్థిరపడేవి. సీఎల్పీ నేతగా నేను, పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులు లేవనెత్తిన అంశాలనే మా పార్టీ ఎన్నికల ఎజెండాగా చేసుకున్నాం.

సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు.. తెలంగాణ బిడ్డ లకు ఎంత తొందరగా ఉద్యోగాలు ఇస్తే అంత మంచిది.. ఎన్నికల్లో హామీ ఇచ్చాం మనస్సాక్షికి సమాధానం చెప్పాల న్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఆలస్యం చేస్తే ప్రభుత్వానికే జీతాల భారం తగ్గుతుంది.. కానీ మేము అలా ఆలోచించడం లేదు.

మా బిడ్డలు స్థిరపడాలి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నాం.విద్యా వ్యవస్థను సమూలంగా మార్చాలని వడివడిగా అడుగులు వేస్తున్నాం. బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి.. కేసుల పాలైతే మీరే నష్ట పోతారు.. కొందరు వారి లాభాల కోసం చేసే ప్రయత్నాల్లో మీరు ఇబ్బందులు పడవద్దు.

కొద్ది రోజుల్లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నాం.

అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తున్నాం.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోటీ పరీక్షలకు ఉచితంగా ఆన్లైన్లో శిక్షణ ఇస్తాం.

పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు దేశంలోనే ఉన్నతమైన సబ్జెక్టు నిపుణులను అందుబాటులోకి తీసుకు వస్తున్నాం. హైదరాబాద్ కేంద్రంగా ఆన్లైన్‌లో పాఠాలు బోధి స్తారు. ప్రిపేర్ అయ్యేవారు ఆయా కేంద్రాల నుంచి ఆన్లైన్లోనే ప్రశ్నలు వేయవచ్చు... అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చు

పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు ఇకనుంచి అశోక్ నగర్ లో ఐదు రూపాయల భోజనంతో ఇబ్బంది పడాల్సిన పనిలేదు.

నిరుద్యోగులు చెప్పిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తాం, మీరు మా బిడ్డలు.. రాష్ట్ర సంపద.. మీ మేధస్సు నిలువు ఉపయోగం కావద్దనేదే ప్రభుత్వం ఆలోచన. ఇందిరమ్మ ప్రభుత్వం నూటికి నూరు శాతం మీ సమస్యలు వింటుంది పరిష్కరిస్తుంది. గ్రూప్ 2 అభ్యర్థులతో మాట్లాడి సమస్య పరిష్కరించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.



మాజీమంత్రి
దేవినేని ఉమామహేశ్వరరావుతో
తిరువూరు శాసనసభ్యులు
కొలికపూడి శ్రీనివాసరావు

# పోలవరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణ

- 50 ఏళ్ల క్రితం చంద్రబాబు ఈ స్థాయికి ఎదుగుతాడని నేను ఊహించలేదు.
- ఎన్డీఏ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతోంది
- బిజెపి పాలిత మహారాష్ట్రలో ఐఏఎస్ అధికారుల పోస్టింగులకు మంత్రులు 5 కోట్ల రూపాయలు బేరం పెట్టారు
- ఒక్కో ఐఏఎస్ అధికారి నుంచి 5 కోట్ల రూపాయలు వసూలు చేసి, పోస్టింగులు ఇస్తున్నారు
- మోడీ, బిజెపి అవినీతికి ఇది నిదర్శనం
- కుప్పం నుంచి వలసలు అధికం
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్



విజయవాడ,మహానాడు:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను స్థిరీకరించలేకపోతున్నాయి. నిరుద్యోగం, వలసల నివారణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నుంచి వలసలు అధికంగా ఉంది. ప్రతిరోజూ కుప్పం వాసులు వేల మంది బతుకుదెరువు కొరకు కర్నాటక వెళుతున్నారు.

చంద్రబాబు నాయుడు సొంత జిల్లా, మదనపల్లెలో టమోటా పంటలు ఎక్కువ పండిస్తారు. కిలో టమోటా రూ.100కి అమ్ముతున్నారు.సామాన్య ప్రజలు ఏమి తినాలి! ఎలా బతకాలి? అంజయ్య ముఖ్యమంత్రిగా, భాస్కరరావు ఇరిగేషన్ మంత్రి గా పోలవరం ప్రాజెక్టుకు పునాది రాయి వేశారు.2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పోలవరం ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలు మొదలుపెట్టారు.

వైఎస్ హయాంలో ఎవరెవరికి కాంట్రాక్టులు ఇచ్చారు? ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టారు? నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో ఎంత ఖర్చు చేశారు.? 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పాలనలో పోలవరం ఖర్చు ఎంత?మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019 నుంచి 2024 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టుకు ఎన్ని వేల కోట్లు ఖర్చు చేశారు? నిర్మాణ పనులు ఎవరికి అప్పగించారు?

వైయస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి, పోలవరం ప్రాజెక్టు పేరుతో అంచనా వ్యయం పెంచుకుంటూ.. తమకు ఇష్టమైన వారికి కాంట్రాక్టులు ఇస్తూ... కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై తెలంగాణ ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించింది. అదే విధంగా పోలవరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.

2019 లో 2 లక్షల 65 వేల కోట్ల అప్పులు చూపిస్తే , జగన్ హయాంలో 14 లక్షల కోట్లుగా చేశారు.నెలకు 9,000 కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోంది. జగన్ రాష్ట్రానికి చేసిన ఘనమైన పని 14 లక్షల కోట్లు అప్పులు చేయడం. అన్ని లక్షల కోట్లు ఏమయ్యాయి? ఏమన్నా అభివృద్ధి పనులు చేశారా? జగన్ చేసిన అప్పులపై లెక్కలు చెప్పాల్సిన బాధ్యత ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉంది.

అప్పుల నుంచి రాష్ట్రాన్ని ఎలా కాపాడుతారో చంద్రబాబుకే తెలియాలి. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో సాధించుకోవాలి. చంద్రబాబు నాయుడుకు ఢిల్లీ చుట్టూ చుట్టాల్సిన పనిలేదు. చంద్రబాబు రమ్మంటే మోడీ పరుగెత్తుకుంటూ రాష్ట్రానికి వస్తారు.

చంద్రబాబు నాయుడుకి రాజకీయ బలం ఉంది. 50 ఏళ్ల క్రితం చంద్రబాబు నాయుడు ఈ స్థాయికి ఎదుగుతాడని నేను ఊహించలేదు.

వచ్చే ఐదేళ్లలో పోలవరం, అమరావతి నిర్మాణం ఎలా పూర్తి చేస్తారు వేచి చూడాలి. ఇప్పటివరకు దాదాపు 40 వేల కోట్లు ఖర్చు చేశారు. ఇంకో 40 వేల కోట్లు ఉంటేగానీ, పోలవరం పూర్తి కాదు. అంత డబ్బు ఎక్కడి నుండి తెస్తారు? పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదు.

# ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

గురజాల, మహానాడు:

గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురజాల రెవెన్యూ డివిజన్ పరిధిలో వస్తున్న భూ సమస్యలు, రెవెన్యూ సంబంధించిన సమస్యలు గురించి వివరాలు సేకరించారు. అదేవిధంగా ఎంతమంది రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు సేకరించారు.

అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి రమాకాంత్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలిసారిగా గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును రెవెన్యూ డివిజన్ అధికారి రమణకాంత్ రెడ్డి సాదరంగా కార్యాలయానికి ఆహ్వానించారు.



# రాష్ట్రంలో ఆటవిక పాలన

- లా అండ్ ఆర్డర్ లేదు
- 45 రోజుల పాలనలో ఏకంగా 36 రాజకీయ హత్యలు
- 24న ఢిల్లీలో ఆందోళన
- ఏపీ హింసను ఢిల్లీ దృష్టికి తీసుకువెళ్లాం
- వినుకొండలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్ రెడ్డి.



వినుకొండ,మహానాడు:


రాష్ట్రంలో ఈరోజు ఒక ఆటవిక పాలన సాగుతోంది. గత 45 రోజులగా రాష్ట్రంలో పరిస్థితి గురించి ఏ సామాన్యుడిని అడిగినా.. ప్రతి సామాన్యుడి నోటిలోంటి వచ్చే మాట ఒక్కటే.. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు అని వస్తుంది. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వాళ్లు అయితే వాళ్లు ఎవరినైనా వెళ్లి కొట్టొచ్చు. ఎవరినైనా హత్య చేయవచ్చు. ఎవరి ఆస్తులనైనా ధ్వంసం చేయవచ్చు. ఎవరిమీద అయినా హత్యాప్రయత్నం చేయవచ్చు.

వాళ్లు ఏం చేసినా పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తారు. అటువైపు నుంచి ఎవరైనా కేసు పెడితే.. పోలీసులు దొంగ కేసులు బనాయిస్తారు.

రాష్ట్రంలో ఒక నీచ సంస్కృతి రాజ్యమేలుతుంది.

చంద్రబాబు నాయుడు గారిని ఒక్కటే అడుగుతున్నాను. ఈ 45 రోజుల పాలనలో ఏకంగా 36 రాజకీయ హత్యలు జరిగాయి. 300కి పైగా హత్యాయత్నాలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ వాళ్ల వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

560 చోట్ల ప్రయివేటు ఆస్తులను ధ్వంసం చేశారు. ఇళ్లల్లో చొరబడి ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు. షాపులు కాల్చివేస్తున్నారు. వైఎస్సార్సీపీ సానుభూతిపరుల చీనీ చెట్లను నరికివేస్తున్నారు.



490 చోట్ల ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. ఇవికాక 1000కి పైగా దౌర్జన్యాలు, దాడులు చేశారు. ఈ 45 రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోలా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందన డానికి నిదర్శం ఈ రషీద్ కేసే. ఇదే వినుకొండకు గతంలో ఎస్పీగా రవిశంకర్ రెడ్డి ఉన్నాడు. మంచి అధికారి. ఎన్నికల వేళ వీళ్లకున్న పలుకుబడితో ఆ అధికారిని తప్పించారు.

తర్వాత వీళ్లకు కావాల్సిన బిందుమాధవ్ అనే అధికారిని ఎస్పీగా తెచ్చుకున్నారు. బిందు మాధవ్ అనే ఎస్పీ ఎంత అన్యాయస్తుడంటే ఈ అన్యాయమైన ఎస్పీని సస్పెండ్ చేస్తూ ఎన్నికల కమిషనే స్వయంగా నిర్ణయం తీసుకుంది. దాని తర్వాత ఎన్నికల కమిషనే మల్లికాగార్గ్ అనే మంచి అధికారిని పెట్టింది.

చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఆఫీసర్ని కూడా పంపించారు. ఆ అఫీసర్ తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు మనుషులకి సహాయసహకారాలు అందించరు అని చెప్పి పంపించారు. ఆ ఆఫీసర్ వెళ్లిపోయిన రోజు కొత్త ఎస్పీగా శ్రీనివాస్ అని వీళ్లకు సంబంధించిన అధికారిని తెచ్చుకున్నారు.

కొత్త ఎస్పీ వచ్చిన రెండు మూడు రోజులకే రషీద్ హత్య జరిగింది. అది కూడా అత్యంత దారుణంగా నడిరోడ్డమీద ప్రజలందరూ చూస్తూ ఉండగా అమాయకుడైన వ్యక్తి, ఒక సాధారణ ఉద్యోగస్తుడుగా వైన్షాపులో సూపర్ వైజర్గా పనిచేస్తున్న వ్యక్తిని అతి కిరాతకంగా నడిరోడ్డు మీద అందరూ చూస్తూ ఉండగానే కత్తితో నరికి చంపారు.

అలా నరుకుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులందరిని నరుకుతానని మెసేజ్ పంపించేందుకు ఈ హత్య చేశారు. పోలీసు వ్యవస్థ వీళ్లదే.. ఇదే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 వీళ్ళందరూ పత్రికల ముసుగులో ఏ స్థాయికి దిగజారిపోయారో గమనించండి. ఈనాడులో అప్పుడెప్పుడో మోటర్ బైక్ కాలిందని ఈ బైక్ జిలానీదేనని కాల్చింది వైయస్సార్సీపీ వాళ్లేనని.. అందుకే రెండేళ్ల తర్వాత ఈ హత్య జరిగిందని దారుణంగా అబద్దాలు చెబుతున్నారు. ఇవి పత్రికాలా? టీవీలా? వీళ్లు చేస్తున్న దుష్ప్రచారం, అబద్దాలకు సిగ్గుతో తలవంచుకోవాలి.

చంద్రబాబు ఆటవిక పాలనకు నిరసనగా బుధవారం ఢిల్లీలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నాం. రాష్ట్రంలో 45 రోజుల్లో క్షీణించిన శాంతిభద్రతల అంశాన్ని దేశ ప్రజల దృష్టికి తీసుకు వెళ్తాం. అసెంబ్లీలో కూడా నిలదీస్తాం. ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా అపాయింట్‌మెంట్లు కూడా కోరాం. అనుమతి రాగానే రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను వారికి వివరిస్తాం.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 20, జులై 2024



## ప్రజల విన్నపాలపై

# వారం వారం సమీక్ష

- శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషి
- అధికారులు, సిబ్బందిని ఆదేశించిన మంత్రి నారా లోకేష్
- జోరువానలోనూ 19వ రోజు "ప్రజాదర్బార్"కు విన్నపాల వెల్లువ

**అమరావతి, మహానాడు:**

సమస్యల పరిష్కార వేదిక "ప్రజాదర్బార్"కు వస్తున్న విన్నపాలపై వారం వారం సమీక్షించనున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లి నివా సంలో నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కార్యక్రమానికి మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తాము పడుతున్న కష్టాలు, సమస్యలపై యువనేతను నేరుగా కలిసి అర్జీలు ఇస్తున్నారు. ఆయా విన్నపాలను శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోంది. ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్‌ను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని అధికా రులు, సిబ్బందికి ఈ సందర్భంగా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆయా విన్నపాలపై ప్రతివారం సమీ క్షించి పరిష్కారానికి చర్యలు తీసు కోనున్నట్లు యువనేత వెల్లడించారు. జోరువానలోనూ 19వ రోజు నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి.

### పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచా యతీలలో పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్మికులను టెండర్లతో పనిలేకుండా మస్టర్ రోల్ ద్వారా కొనసాగించాలనే హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించారు.

నంద్యాల జిల్లా, డోన్ మండలం, ధర్మారంలో తాము నిర్మించుకున్న చర్చికి ప్రహరీగోడ, మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్డర్ కాపీ వచ్చిందని, నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన చిన్నయద్దయ్య కోరారు. కడప జిల్లా గోపవరం మండలం రాచయపేటకు తాగునీటి సౌకర్యంతో పాటు రోడ్లు నిర్మించాలని గ్రామప్రజలు కోరారు. కరోనాతో తమ ఆర్థిక పరిస్థితులు దిగజారాయని, ఎన్ఎస్ఎఫ్ డీసీ, ఎన్ఎస్ కే ఎఫ్ డీసీ పథకం ద్వారా తీసుకున్న కార్ల రుణాలను రద్దు చేయాలని ఎన్ఎస్ఎఫ్ డీసీ లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు జిల్లా కోటలోని ఎన్ బీకేఆర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు. పశువైద్యాధికారులకు అనుసంధానకర్తలుగా ఉన్న పశు సఖీలను గత ప్రభుత్వం తొలగించిందని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏపీ రాష్ట్ర పశుసఖీలు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్లో వాహన డ్రైవర్ గా పనిచేస్తున్న తనకు గత ప్రభుత్వం కక్షపూరితంగా జీతం నిలిపివేయడంతో పాటు ఉద్యోగం నుంచి తొలగించిందని, తగిన న్యాయం చేయాలని జి.రమేష్ కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

### అంగన్ వాడీ పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించండి

అద్దెభవనంలో ఉన్న తాడేపల్లి కృష్ణనగర్ అంగన్ వాడీ పాఠశాలకు స్థలం కేటాయించడంతో పాటు శాశ్వత భవనం నిర్మించాలని డి.లీల నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పక్షవాతంతో మంచానికే పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని నవులూరుకు చెందిన బేతపూడి కోటేశ్వరరావు కోరారు. అనారోగ్యంతో బాధపడు తన్న తనకు పిల్లల చదువులు భారంగా మారాయని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన టి.మైనర్ బాబు కోరారు. సివిల్ ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆత్మకూరుకు చెందిన సీహెచ్.కల్యాణ్ బాబు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని యువనేత భరోసా ఇచ్చారు.

































జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 20, జులై 2024

# పేదరిక నిర్మూలనలో తెలంగాణ రెండో స్థానం

- నీతి ఆయోగ్ నివేదికపై హర్షం వ్యక్తం చేసిన కేటీఆర్



హైదరాబాద్, మహానాడు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మోడల్ విజయం సాధించిందని ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. తాజాగా నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదికలో తెలంగాణ పేదరిక నిర్మూలనలో భారతదేశంలో రెండవ స్థానంలో నిలిచిందని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన ప్రగతిని కొనియాడారు. 2020-21తో పోలిస్తే 2023-24లో 74 స్కోర్‌తో ఎస్డీజీలలో తెలంగాణ ఫ్రంట్ రన్నర్‌గా నిలిచింది. ఇది 2020-21తో పోలిస్తే ఐదు పాయింట్ల మెరుగుదలను పంచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. తెలంగాణ 91/100 స్కోర్‌తో పేదరిక నిర్మూలనలో భారతదేశంలో రెండవ స్థానంలో నిలిచింది. అనేక పరిమితులలో జాతీయ సగటును అధిగమించింది. మన రాష్ట్రం కూడా సరసమైన,స్వచ్ఛమైన శక్తిని అందించడంలో 100/100. స్వచ్ఛమైన తాగునీటిని అందించడంలో 90/100. మంచి పని,ఆర్థిక వృద్ధిలో 84/100 స్కోరు సాధించింది. జై తెలంగాణ అంటూ ఆనందాన్ని వెలిబుచ్చారు.



ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి అందజేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు



తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పోలీసు అధికారి వర్ల రామయ్యను కలసిన పోలీసు అధికారుల సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులు



## కన్నాని పరామర్శించిన బూర్ల

సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణని శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం వారి స్వగృహం నందు పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు



## జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఎన్నికలు జరపండి

- హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని వినతి
- కో ఆపరేటివ్ కమిషనర్‌ని కోరిన జర్నలిస్టులు

హైదరాబాద్,మహానాడు: జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, జూబ్లీహిల్స్ కు హైకోర్టు ఉత్తర్వుల మేరకు వెంటనే ఎన్నికలు జరపాలని కోరుతూ జెసిహెచ్ఎస్ఎల్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ కమీషనర్ మరియు రిజిస్ట్రార్ కో ఆపరేటివ్ సొసైటీస్ పి.ఉదయ్ కుమార్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నికలు జరపకపోవడంతో సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా నాన్ అలాటీ సభ్యులు తీవ్రంగా నష్టపోయారని విన్నవించారు.

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సొసైటిలో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని కోరారు. 4 నెలల లోపు ఎన్నికలు పూర్తి చేయాలని కోరగా కమీషనర్ సానుకూలంగా స్పందించారు.

అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిత్యం అనేక ఇబ్బందులు పడుతూ జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జెసిహెచ్ఎస్ నాయకులు కోరారు .

కమిషనర్ ను కలిసిన వారిలో జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నాయకులు బ్రహ్మండబేరి గోపరాజు ,భీమగాని మహేష్ గౌడ్, సునీత,గయాస్ పాషా,జి.రఘు,పి.సాగర్,పర్వీన్ ,ఎం.శ్రీనివాస్ , రామకృష్ణ ,కె.రాజు, విఘ్నేశ్వర్ రావు, మునిరాజు తదితరులు ఉన్నారు

# రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణం

- మీరు జోక్యం చేసుకోండి
- మోదీకి జగన్ లేఖ

అమరావతి,మహానాడు: ఏపీ గత 40 రోజుల్లో జరుగుతున్న అరాచకాలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ప్రధాని మోదీకి లేఖ రాశారు. జగన్ లేఖ పూర్తి పాఠం ఇదీ..

18.07.2024.

గౌరవనీయులైన ప్రధానమంత్రిగారికి,

సర్..

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో నెలకొన్న అత్యంత దారుణమైన పరిస్థితులను, క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. రాజ్యాంగ వ్యవస్థలు కూప్పకూలి పోయాయి. యంత్రాంగం నిస్తేజంగా మారిపోయింది. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. అధికార పార్టీకి చెందిన నాయకులు, వారి కార్యకర్తలు స్వైరవిహారం చేస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. అత్యంత అనాగరిక సంఘటనలు జరుగుతున్నాయి. అమానవీయ, అమానుష ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి, ఆ వెంటనే ఈ ఎన్నికల్లో తమను సమర్థించని, తమకు ఓటు వేయని వారిని లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా మా పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులను వేధించడమే పనిగా పెట్టుకుంది. వారిని కొట్టడం, చంపడం, దారుణంగా వేధించి భయానక పరిస్థితులు సృష్టించడం వంటివన్నీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు. ఇళ్లు, భవనాలు కూల్చేస్తున్నారు. వ్యాపార సంస్థలపైనా దాడులు చేస్తున్నారు. పట్టపగలు యథేచ్ఛగా కొనసాగుతున్న ఈ ఘటనలు రాష్ట్రంలో ఒక భయానక పరిస్థితి నెలకొనేలా చేస్తున్నాయి.

చివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులంటూ.. రోడ్డు పక్కనే చిరు వ్యాపారం చేసుకుంటున్న వారినీ వదలడం లేదు. వారిపై దాడులు చేసి, ఉపాధిని దెబ్బ కొడుతున్నారు.

ఇలా కేవలం మా పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లు, ఆస్తులు, వ్యాపార సంస్థలపై మాత్రమే కాకుండా చివరకు ప్రభుత్వ ఆస్తులపైనా వారి దాడులు, దౌర్జన్యాలు కొనసాగుతున్నాయి. అలా ప్రభుత్వ ఆస్తులనూ వారు విధ్వంసం చేస్తున్నారు. అధికార వికేంద్రీకరణలో భాగంగా గ్రామస్థాయిలోనే ప్రజలకు అత్యంత చేరువగా సేవలందిస్తున్న గ్రామ సచివాలయాలతో పాటు, విత్తనం మొదలు పంటలు అమ్ముకునే వరకు రైతుల చేయి పట్టుకుని నడిపిస్తున్న రైతు భరోసా కేంద్రాలు,

గ్రామస్థాయిలో ప్రజలకు అత్యున్నతంగా వైద్య సేవలందిస్తున్న విలేజ్ క్లినిక్‌లను సైతం టీడీపీ శ్రేణులు వదిలి పెట్టడం లేదు. అవన్నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్న కక్షతోనే, అధికార పక్షం ఈ పని చేస్తోంది. చివరకు రాష్ట్రంలో చాలా చోట్ల దివంగత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను కూడా యథేచ్ఛగా ధ్వంసం చేస్తున్నారు.

తాజాగా, గత బుధవారం, జూలై 17, 2024 రోజున పల్నాడు జిల్లా వినుకొండలో మా పార్టీ కార్యకర్త రషీద్‌ను దారుణంగా హత్య చేశారు. నడిరోడ్డు



మీద ప్రజలందరూ తిరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ దారుణ హత్య రాష్ట్ర ప్రజానీకాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేసింది. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో చాలా జరిగాయి. పట్టపగలే నడిరోడ్డు మీద కత్తులతో స్వైరవిహారం చేస్తూ, మనుషుల ప్రాణాలు తీస్తున్న ఘటనలు సర్వసాధారణం అయిపోయాయి.

వైయస్సార్ కాంగ్రెస్ తరఫున పార్లమెంటుకు ఎన్నికైన వారు, శాసనసభకు ఎన్నికైన వారు, ఆయా స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులకూ రక్షణ కూడా లేకుండాపోయింది. గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరులో మాజీ ఎంపీ రెడ్డప్పగారిని పరామర్శించడానికి వెళ్లిన మా పార్టీకి చెందిన లోక్‌సభ పక్ష నాయకుడు, ఎంపీ మిథున్‌రెడ్డిపై టీడీపీ మూకలు హత్యాయత్నానికి దిగాయి. పోలీసుల సమక్షంలోనే ఈదాడి జరిగింది. చివరకు ఒక ఎంపీకి కూడా రక్షణ కల్పించలేని దారుణ పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు, వారు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న విధానం వీటన్నింటితో అందరికీ అర్థమవుతోంది.

రాష్ట్రంలో ఎక్కడా ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది కనిపించడం లేదు. రాజ్యాంగం, చట్టం, పోలీసు వ్యవస్థ.. అన్నీ నిర్వీర్యమయ్యాయి. నామమాత్రంగా మిగిలాయి. అన్నింటికీ భిన్నంగా, చట్ట విరుద్ధంగా అధికార పక్షం ఏర్పాటు చేసుకున్న తమ సొంత రాజ్యాంగ వ్యవస్థ 'రెడ్ బుక్' రాజ్యాంగం గత 40, 45 రోజులుగా ఇక్కడ పని చేస్తోంది. దీంతో ఇక్కడ రేపిస్టులు, బాలలపై అత్యాచారాలు చేసే వారిది ఆడింది ఆట, పాడింది పాట.. అన్నట్లుగా సాగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ఇక్కడ సంఘ విద్రోహ శక్తులు పేట్రేగిపోతున్నాయి. ఈ రాష్ట్రాన్ని స్వేచ్ఛగా వారికి అప్పగించేశారు.

గడచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో అంటే మంచి విద్య, మంచి వైద్యం, రైతుకు భరోసా, అక్కచెల్లెమ్మలకు సాధికారిత, పటిష్టమైన లా అండ్ ఆర్డర్. సుస్థిర, సమగ్రమైన అభివృద్ధి కొనసాగింది. వాటన్నింటిలో ఆనాడు ఈ రాష్ట్రం పేరు గొప్పగా చెప్పుకుంటే.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయింది. రాష్ట్రంలో అరాచకాలు తప్ప, పరిపాలన అనేది ఎక్కడా కనిపించడం లేదు.

ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల వ్యవధిలోనే 31 మంది హత్యకు గురయ్యారు. 300 మందిపై హత్యాయత్నం జరిగింది. టీడీపీ వాళ్ల వేధింపులు భరించ లేక 35 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. వీళ్ల అరాచకాలు భరించలేక దాదాపు 2,700 కుటుంబాలు గ్రామాలు విడిచి వెళ్లిపోయాయి. ఇవన్నీ కాక, 1,050కి పైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయి.

ఈ ఘటనలన్నీ అనుకోకుండానో లేక యాధృచ్ఛికంగానో జరిగిన ఘటనలు కావు. ఒక పథకం ప్రకారం ఒక మోడస్ ఆపరండీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అణగదొక్కడానికి చేస్తున్న దుర్మార్గాలు ఇవన్నీ. రాష్ట్రంలో అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉండకూడదన్న ఏకైక లక్ష్యంతో ఇవన్నీ చేస్తున్నారు. ఆ మేరకు ప్రభుత్వంలో ఉన్నవారు.. పైస్థాయి అధికారులు మొదలు కిందిస్థాయి వరకూ సిగ్నల్ పంపారు. ఏకంగా ఈ రాష్ట్రంలో ఒక మంత్రి రెడ్‌బుక్ పేరిట హోర్డింగులు పెట్టి, నేరుగా దాడులు చేయమని కేడర్‌కు చెప్పకనే చెప్పాడు. వాటిని అడ్డుకోవద్దని అధికారులనూ నిర్దేశించాడు. దీంతో ఎక్కడికక్కడ టీడీపీ గూండాలు రెచ్చిపోయి దారుణాలకు పాల్పడుతున్నారు.

ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరి ప్రయోజనాలను రక్షించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించాల్సింది పోయి.. ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తిగా రాజకీయమయం చేశారు. హత్యలను, దాడులను, అకృత్యాలను ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఇవన్నీ చేస్తున్నారు.

దాదాపు 27 మంది ఐఏఎస్, 24 మంది ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా చేశారంటే.. చంద్రబాబు లక్ష్యాలు, ఉద్దేశాలు కళ్ల ముందే కనిపిస్తున్నాయి.

మొత్తంగా చూస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలు కుప్పకూలిపోయాయి. తక్షణం శాంతిస్థాపన జరగాల్సిన అవసరం ఉంది. సాధారణ పరిస్థితులు నెలకొనాల్సి ఉంది. అందుకే రాష్ట్రంలో ఎన్నికల తర్వాత చోటు చేసుకున్న ఘటనలన్నింటిపైనా కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో విచారణ జరపాలని కోరుతున్నాను.

ఈ విషయమై మిమ్మల్ని కలిసి, వ్యక్తిగతంగా నివేదించడం కోసం.. మీకు అనుకూల సమయంలో అపాయింట్‌మెంట్ ఇవ్వమని విజ్ఞప్తి చేస్తున్నాను. వీలైనంత త్వరగా అపాయింట్‌మెంట్ ఇస్తే.. గత 40, 45 రోజులుగా రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిస్థితులను వ్యక్తిగతంగా మీకు వివరిస్తానని తెలియజేసుకుంటున్నాను.

ఇట్లు

వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

# రుణమాఫీతో బీజేపీ, బీఆర్ఎస్‌కు నిద్ర పట్టడం లేదు

- బీజేపీ ఎన్ని వేలకోట్లు రుణమాఫీ చేశారో చెప్పగలరా?
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్, మహానాడు: సోనియా గాంధీ,రాహుల్ గాంధీ డైరెక్షన్ లో సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ రెండో దశలో 2లక్షల రుణమాఫీ ఆగస్టు పదిహేను కల్లా అవుతుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో రైతుల పంట రుణాల మాఫీ ప్రక్రియను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించింది.

మూడు దఫాలుగా.. చేయనున్న ఈ రుణమాఫీని ఆగస్టు 15లోపు ప్రభుత్వం పూర్తి చేసేందుకు ప్రణాళికలు రచించింది. ఇందులో భాగంగా.. మొదటి విడతగా లక్ష రూపాయల మేర రుణాలు ఉన్న రైతుల అకౌంట్లతో డబ్బు జమ చేసింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ డైరెక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ రెండో దశలో 2లక్షల రుణమాఫీ మొదలైంది.

### రుణమాఫీతో బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లకు నిద్రపట్టడం లేదు

సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయగానే రైతుల ఇళ్లల్లో సంబరాలు.. ప్రతిపక్ష నేతల ఇళ్లలో ఆందో ళనలు మొదలయ్యాయి. కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు నిద్ర మాత్రలు వేసుకొని పడుకున్నారు. హరీష్ రావు ఫైనాన్స్ మినిస్ట్, మీ మామ సీఎంగా ఉండి.. పది ఏళ్లలో 7 లక్షల కోట్ల అప్పులు చేశారు. అందులో రైతుల రుణమాఫీ చేసింది కేవలం 26 వేల కోట్లు మాత్రమే. సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 31 వేల కోట్ల రుణమాఫీ మొదలైంది.

### బీజేపీ ఎన్ని వేలకోట్లు రుణమాఫీ చేశారో చెప్పగలరా?

నాలుగున్నరేళ్ల సమయం ఉన్నా.. ఆరు నెలల్లోనే రుణమాఫీ పూర్తి చేస్తున్నాం. బీజేపీ పదేళ్లు కేంద్రంలో ఉండి దేశంలో ఉన్న రైతులకు ఎన్ని వేల కోట్లు రుణమాఫీ చేశారో చెప్పగలరా అని బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు సవాల్ విసిరారు. పదేళ్లలో నిరో మోడీ విజయ్ మాల్యా లాంటి పది మందికి 16 లక్షల కోట్లు మాఫీ చేశారు. అందులో రైతులు ఉన్నారా చెప్పండి.

యూపీఏ హయాంలో ఒకసారి 75వేల కోట్లు రుణాలు మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. పదేళ్లలో రైతులు కేసీఆర్ మీద పెట్టుకున్న ఆశలను ఖూనీ చేశారు. బీజేపీ ప్రభుత్వం రైతు నల్ల చట్టాలు తెచ్చి, రైతు హత్యలు చేశారు. దీని మీద చర్చకు వస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీలో రైతులు నిరసనలు తెలిపితే.. మంత్రుల పిల్లల వాహనాలతో మర్డర్లు చేశారు.

### చిరంజీవి సినిమా హిట్.. రైతులు ఫ్లాప్

రైతుల పక్షాన ఉన్నట్లు చిరంజీవి ఖైదీ నంబర్ 150 తీశారు. ఢిల్లీలో రైతులు నిరసనలు చేస్తుంటే ఎందుకు చిరంజీవి మద్దతు తెలుపలేదు. తమ్ముడు పవన్ కళ్యాణ్ బీజేపీకి మద్దతు ఇస్తుంటే రైతుల గురించి ఎందుకు చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు.

డిల్లీలో రైతులు ఆందోళనలు చేస్తుంటే, రాహుల్ గాంధీ మద్దతు ఇచ్చారన్నారు.



# ఇసుక స్టాక్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి

కొల్లిపర, మహానాడు: గుంటూరు జిల్లా కొల్లిపర మండలం మున్నంగి ఇసుక స్టాక్ పాయింట్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక స్టాక్ పాయింట్‌లో ఇసుక రవాణా ఎలా జరుగుతుందని, వినియోగదారులకు అందుతున్న విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత ఇసుక పంపిణీపై ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి ఆదేశించారు. వినియోగదారులకు ఇసుక అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి సూచించారు.

08
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 20, జులై 2024

# ఐదేళ్ల వైసీపీ పాలనలో అరాచకాలు, అక్రమాలు

- అక్రమ లేఅవుట్లపై అధికారులు ఉక్కుపాదం

**నెల్లూరు,మహానాడు:** తోడేరు పంచాయితీ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై అధికారులు ఉక్కుపాదం మోపారు. మాజీ మంత్రి కాకాణి కన్నుసన్నల్లో ఏర్పాటైన లేఅవుట్లపై అధికారులు కన్నెర్ర చేశారు. కేఆర్ఆర్ గార్డెన్స్‌లో ఆక్రమణలు జేసీబీలతో తొలగించారు. మాజీ మంత్రి కాకాణి ఇలాకాలో పుట్టగొడుగుల్లా చాలా అక్రమ లేఅవుట్లు వెలిశాయి. దివంగత నేత కాకాణి రమణారెడ్డి పేరుతో ఉన్న గార్డెన్ లేఅవుట్ లో బోర్డులు తొలగించారు. నుడా (నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) అధికారుల ఆదేశాలతో పంచాయతి అధికారులు శుక్రవారం ఆక్రమణలు తొలగించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, కక్ష సాధింపులు జరిగాయి. పొదలకూరు అక్రమ లే అవుట్లలో ఘోరాలు, నేరాలు చోటుచేసుకున్నాయి. శ్రామిక నగర్ వద్ద అనా ధీనంలో ఉన్న అక్రమ లేఅవుట్ పై అధికారులు చర్యలు తీసు కోవాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. అక్రమ లేఅవుట్లలో ఏర్పాటు చేసిన ప్లాట్ రాళ్లకు వైసీపీ పార్టీ రంగులుసైతం ఉన్నాయి. ప్రభుత్వ భూమిలో లేఅవుట్ ఏమిటి? ఇంత అరాచకమా అంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

మొత్తం 52 అక్రమ లేఅవుట్లకుగాను, రెండో లేఅవుట్ పై అధికారులు చర్యలు తీసుకున్నారు. పొట్టేలువాగు ఆక్రమించి మరీ లేఅవుట్ వేశారు. ఇటీవల జిల్లా ఇరిగేషన్ అధికారుల పరిశీలనలో పొట్టేలువాగు ఆనవాలు గల్లంతయినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశాం...కానీ ఇటివంటి ప్రభుత్వంఎప్పుడూ చూడలేదని, భూ మాఫియా నిర్వాహకులపై, అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మన లక్ష్యం 2029 ఎన్నికలు

- జగన్ విధ్వంసాన్ని బాబు సరిచేసే పనిలో ఉన్నారు
- మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమావేశం
- సమస్యలు పరిష్కరించాలని టీడీ జనార్ధన్‌కు వినతి
- సీఎం చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని టీడీ జనార్ధన్ హామీ

**మంగళగిరి,మహానాడు:** మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొటిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ అధ్యక్షన రిటైర్ట్ ఆర్మీ ఉద్యోగుల సమావేశాన్ని మంగళగిరి టీడీపీ జాతీయ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు.





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఏపీ స్టేన్ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ ఆసోసియేషన్ అధ్యక్షులు మోటూరి శంకరరావు, జనరల్ సెక్రటరీ వై. రమేష్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆ సంఘ జిల్లా ఇంఛార్జ్ లు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు 450 మంది వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




2004 హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో ఎక్స్ సర్వీస్ మెన్ ఉద్యోగుల సమావేశం మొదటి సారి నిర్వహించినట్లు.. నాడు చంద్రబాబు మాకు ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. అప్పటి నుండి టీడీపీ పై మాకు అభిమానం పెరిగిందని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు అన్నారు. నేడు కూటమి గెలపుకు తమ వంతు కృషి చేసినట్లు పేర్కొన్నారు. కావున తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.

కేంద్రియ సైనిక బోర్డులో ఏపీ నుండి ఒక్క రిప్రెజెంటేటీవ్ కాని.. జేసీవో కాని లేరని.. వేంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు టీడీపీలో ప్రత్యేక సెల్ ఉండేదని రాష్ట్ర విభజన తరువాత నేడు ఆ అవకాశం లేదన్నారు. దీంతో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం తావులేకుండా పోయిందన్నారు.

దివంగత ముఖ్యంత్రి ఎన్టీఆర్ హయాంలో ఎక్స్ సర్వీస్ మెన్ ఉద్యోగుల కోసం 2% రిజర్వేషన్ కోటాను ఏర్పాటు చేస్తే ఆ రిజర్వేషన్ నేడు ఎక్కడా అమలు కావడంలేదన్నారు. ఆ రిజర్వేషన్ ను తిరిగి కొనసాగించాలని వారు కోరారు.

191 జీవో ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులను ఎక్స్ ఆర్మీ ఉద్యోగులకు కేటాయించాలి కాని ఆ జీవో కూడా అమలు కావడంలేదన్నారు. ఇలా ఎన్నో హక్కులు మాజీ సైనిక ఉద్యోగులకు ఉన్నా ఆర్ఎస్పీ, జెడ్ఎస్పీలు వాటిగురించి అవగాహన కల్పించడంలేదన్నారు. మాజీ సైనికుల హక్కులను కాపాడాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీ జనార్ధ్ మాట్లా డుతూ దేశ ప్రజలకోసం ప్రాణాలకు తెగించి సంవత్సరాల తరబడి సైనికులు ఇళ్లు వాకిళ్లను వదిలి పనిచేయడం చెప్పలేని త్యాగం. మీ త్యాగానికి చేతులు ఎత్తి నమస్కరిస్తున్నా.

అలాంటి రిటైర్డ్ సైనికోద్యోగుల సమస్యలకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శంకర్ రావును అభినందిస్తున్న.. మీమీ ప్రాంతాల్లో ఉన్న మాజీ సైనిక ఉద్యోగులను గ్యాదర్ చేసి మీ సంఘంలో చేర్చుకోండి. ఇచ్చిన అర్జీల్లో చాలా సమస్యలు నా ముందుకు వచ్చాయి. ఒక ఉద్యోగి తనకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించుకున్నారని నా ముందు ఆవేదన చెందాడు..

గత ఐదేళ్ల పాలనలో ఉంది రాక్షస ప్రభుత్వం. వాళ్లకు మానవత్వం లేదు. వాళ్లు బ్రతకడమే కాని ఎదుటి వ్యక్తులు బ్రతికితే ఒప్పుకోరు. వాళ్ల ఆస్తులు పెరగాలే కాని ఎవరి ఆస్తులను పెరగనివ్వరు. అదే వైసీపీ ప్రభుత్వంలో ఇలాంటి మీటింగ్ లు పెట్టాలంటే పొద్దున్నే శంకర్ రావును హౌస్ అరెస్ట్ చేసేవారు. బ్రిటీస్ వాళ్ల కంటే దారుణంగా పాలించారు. ఎవరు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితిలేదు.

అలాంటి చీకటి రోజుల నుండి మనం బయటకు వచ్చాం. మాజీ సైనికుల సమస్యలను ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. నియోజకవర్గాల్లో ఉండే స్థానిక ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలి. ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా అందరి సమస్యలు పరిష్కారం కవాలి అందరి సంతోషంగా ఉండాలన్నదే టీడీపీ, నారా చంద్రబాబు ముఖ్య ఉద్దేశం.

చైనా, భారత్ యుద్ధ సమయంలో అన్న ఎన్టీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా విరాళాలు సేకరించి సైనికులకోసం అందించిన గొప్ప వ్యక్తి. ఎన్టీఆర్ గొప్ప మానవతావాధి, ఆయన చెప్పడమే కాదు చేసి చూపించారు. నేడు పేదవాడికి ఆహార భద్రత అని ప్రపంచ దేశాలు ఘోసిస్తున్నాయి. 40 ఏళ్లకిందటనే ఎన్టీఆర్ట్ పేదవాడికి ఆహారభద్రత కల్పిస్తూ కిలో రూ. 2 కే బియ్యాన్ని అందించారు.

పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన మహనీయుడు. దాన్నే నేడు అన్ని ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు ఆస్తిలో సమాన వాటా కల్పించిన ఏకైక నాయకుడు ఎన్టీ రామారావు. కోడళ్ల పేరుతో ఆస్తులు రాసి ఎన్టీఆర్ అందరికి ఆదర్శంగా నిలిచారు. నదులు అనుసంధానం మొట్టమొదట ఎన్టీరామారావు చేశారు. కృష్ణా, పెన్నాను కలిపి రాయలసీమను సస్యశామలం చేశారు.

తరువాత కృష్ణా, గోదావరిని చంద్రబాబు కలిపి రాయలసీమకు నీళ్లు అందించారు. ఐటీ విప్లవంతోనే అభివృద్ధి సాధ్యమని ముందే తెలుగు జాతికి ఐటీని అందించిన గొప్ప నాయకుడు చంద్రబాబు. అందరి మస్యలను చంద్రబాబు పరిష్కరిస్తారు. మిగిలిన సైనిక సంఘాల్లో ఉన్న ఉద్యోగులతో కూడా స్నేహంతో ఉండి.. సమస్యలు పరిష్కరించుకుంటూ.. మళ్లీ 2029 లో కూడా టీడీపీ గెలుపు కృషి చేయాలి.

ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ కు అవకాశం ఇస్తే వాళు దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఎంత మంది ప్రాణాలు తీశారో తెలియదు. వైసీపీ నేతలు చేసిన విధ్వంసం నేడు చంద్రబాబు సరిచేయాల్సిన పరిస్థితి వచ్చింది.

కాబట్టి నిరంతరం 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని 800 మంది సభ్యులగా ఉన్న సంఘం అభివృద్ధి చెంది లక్షమందితో పెద్ద బహిరంగ సభ పెట్టుకునేలా పనిచేయాలని కోరుకుంటున్నా..

# సంక్షేమం చూసి పార్టీలో చేరుతున్నారు

- ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, మహానాడు:** అభివృద్ధి, సంక్షేమం చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కోరుట్ల మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ మెంబర్లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు గాంధీ భవన్ వద్ద విలేకరుల సమావేశంలో మహేష్ కుమార్ చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపీఏ హయాంలో 70 వేల కోట్లు రుణ మాఫీ మన్మోహన్ సింగ్ హయాంలో జరిగిందన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి హయాంలో 2లక్షల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం. కాంగ్రెస్ నాయకత్వం మాట ఇస్తే.. తుచ తప్పకుండా నెరవేరుస్తారు అని నిరూపిం చారు. 31 వేల కోట్ల రుణమాఫీ జరుగుతుంది అంటే ఆషామాషీ కాదు. గత ప్రభుత్వం ఏడున్నర లక్షల కోట్ల అప్పులు మోపి వెళ్లినా, ఆర్థిక భారమైనా రుణమాఫీ చేస్తున్నాం. చాలా మంది నాయకులు రుణమాఫీ తో మింగుడు పడక మాట్లాడుతున్నారు.

కేసీఆర్ హయాంలో అవకాశం ఉన్న ప్రతి మార్గంలో అప్పులు తెచ్చారు. గత ప్రభుత్వాలు శాంపుల్ చూపి ఓట్లు దండుకునే రాజకీయాలు చేశారు. ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటుంటే.. ఓర్చుకోలేక పోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్‌ను టీపీసీసీ అభినందిస్తుందని పేర్కొన్నారు.

# ఫేక్ వార్తలు ఫేక్ ప్రచారాలతో ప్రజల్లో విద్వేషాలు

**జగన్ రెడ్డి రోజుకొక కుట్ర: ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మహానాడు:** ఫేక్ వార్తలు ఫేక్ ప్రచారాలతో రాష్ట్ర ప్రజల్లో విద్వేషాలు సృష్టించేందుకు జగన్ రెడ్డి రోజుకొక కుట్ర చేస్తున్నాడని గుంటూరు నగరం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం మీద అబద్ధాలు అసత్య ఆరోపణలు చేయడం వైసీపీకి అజెండాగా మారిందన్నారు.



గిరిజన మహిళను వైసీపీ నేత విజయసాయిరెడ్డి వంచించిన విషయం సాక్ష్యాధారాలతో సహా బట్టబయలైనందువల్ల ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు వినుకొండలో వైసీపీ కార్యకర్తల అంతర్గత వివాదాన్ని మా పార్టీపై నెట్టేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో ఇద్దరు మైనార్టీ సోదరులు జిలాని, రషీద్‌ల మధ్య జరిగిన వివాదంలో ఒకరు బలయితే దానిని కూడా తెలుగుదేశం పార్టీపై నెట్టే కుట్రలు చేస్తున్నారన్నారు.

మృతుడు రషీద్, హంతకుడు జిలాని వీరి ఇరువురు గతంలో వైసీపీ పార్టీకి చెందిన వారేనని గుర్తు చేశారు. గత ఏడాది తొలి ఏకాదశి రోజున వినుకొండలో వీరి మధ్య తలెత్తిన వివాదం అన్నారు. రషీద్ వల్ల వేధింపులకు గురవుతూ జిలాని హంతకుడుగా మారాడని వారిరువురి మధ్య ఉన్న గొడవలు వల్ల జరిగిన హత్యకు ఈ సంఘటనకు రాజకీయ రంగు పులవటం దుర్మార్గమన్నారు. జగన్ శవ రాజకీయాలు చేయడం వైసీపీ పార్టీ కార్యకర్తల మధ్య వ్యక్తిగత వ్యవహారం వినుకొండలో జరిగిన హత్య కారణమైతే బెంగళూరు నుంచి వినుకొండ కి హడావుడిగా వచ్చి ఇక్కడ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయటం సరికాదన్నరు. అబద్ధాలు అసత్యాలు అవినీతి కలిపితే జగన్ రెడ్డి అనే విషయం వినుకొండ సంఘటన ద్వారా మరోసారి స్పష్టమైందని అన్నారు.

కర్నూలు జిల్లాలో అబ్దుల్ సలాం కుటుంబం బలవన్మరణానికి కారణం వైసీపీ నేతలు కాదా అని ప్రశ్నించారు.

నరసరావుపేటలో మసీదు స్థలం కాపాడటానికి ప్రయత్నించిన మైనారిటీ నేత ఇబ్రహీంను నడిరోడ్డుపై గొంతు కోసి చంపిన వైసీపీ నేతలను కాపాడింది తాడేపల్లి ప్యాలెస్ పెద్దలు కాదా అని గుర్తు చేశారు. గడిచిన 5 ఏళ్ల పాలనలో సుమారు 18 మందికి పైగా మైనార్టీల సోదరులను హతమార్చి వారి ఆస్తులను వైసీపీ నేతలు కబ్జా చేశారన్నారు.

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు 11 సీట్లకి వైసీపీ నేతలను పరిమితం చేశారని అయినా జగన్ సైకో ప్రవర్తన మారలేదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి అండ్ కో చేస్తున్న ఆరోపణలు ప్రజలు గమనించాలన్నారు. వైసీపీ నేతల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు అని అన్నారు రాష్ట్ర ప్రజలు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిట్టి బాబు ఉన్నారు.







# క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ సృజన బిజీ బిజీ

- హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు
- బాలికలతో కలసి భోజనం చేసిన కలెక్టర్ సృజన

**విజయవాడ,మహానాడు:** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులపై దృష్టి సారించారు. ఆ మేరకు ఆమె జిల్లాలోని హాస్టళ్లు, అంగన్వాడీ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు, అధికారుల పనితీరు, స్కూళ్లలో పరిస్థితులను ఆమె సునిశితంగా తనిఖీ చేస్తున్నారు.

తాజాగా సృజన.. ఏ.కొండూరు మండలం పెద తండా అంగన్వాడి సెంటర్, తిరువూరు గర్ల్స్ హైస్కూలులో మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. భోజన నాణ్యత ఎలా ఉంది? రోజూ భోజనంలో మెను ఏమిస్తున్నారంటూ బాలికలను వాకబు చేశారు. కాగా వర్షాకాలం నేపథ్యంలో కట్టలేరు బ్రిడ్జిని సృజన పరిశీలించారు.

# రైతు బాంధవుడు సీఎం రేవంత్

**-ఎంపి మల్లు రవి**

**హైదరాబాద్, మహానాడు:** రుణమాఫీ అమలు చేసి రైతు బాంధవుడిగా సీఎం రేవంత్ రెడ్డి నిలిచారని ఎంపీ మల్లు రవి అన్నారు. రైతు రుణ మాఫీకి సంబంధించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని గాంధీ భవన్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు దఫాలు వారీగా.. లక్ష.. లక్షన్నర.. రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తాం. దేశంలో ఏ రాష్ట్రానికి ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేసిన చరిత్ర లేదు. యూపీఏ హయాంలో 74 వేల కోట్లు.. దేశవ్యాప్తంగా రుణమాఫీ చేస్తే, ప్రస్తుతం తెలంగాణ లో 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నాం. 8 మంది కాంగ్రెస్ ఎంపీల తరుపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. రైతు భరోసా మీద కూడా ఒక క్యాబినెట్ సబ్ కమిటీ భట్టి,తుమ్మల, పొంగులేటిలతో ప్రభుత్వం వేసింది. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ తో పాటు ఐదు హామీలు అమలు చేస్తున్నాం. రైతు బంధు ఇవ్వకుండా.. రుణమాఫీ చేస్తున్నారని హరీష్ రావు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తా అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు 7 నెలలకు గాను.. 29 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. టీఆర్ఎస్ హయాంలో రియల్ ఎస్టేట్ భూములకు, భూస్వాములకు రైతు బంధు ఇచ్చారని ఎద్దేవా చేశారు.

09
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 20, జూలై 2024

## మున్సిపల్ అధికారులతో
# ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమీక్ష



గుంటూరు, మహానాడు:

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిస్థితిపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమస్యల వినతిపత్రాలను, సమస్యల ఫోటోలను కమిషనర్ చేకూరి కీర్తికి నివేదిక రూపంలో అందజేసి, అత్యవసరంగా వీటిని పరిశీలించి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రతి సమస్య పరిష్కారానికి ఒక నిర్దేశిత గడవు ఉండాలని, అలాగే నేను ఇచ్చే సమస్యలకు పరిష్కారినికి కూడా ఒక గడువు చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. ప్రధానంగా ఏ.టి అగ్రహారం మెయిన్ రోడ్డు, నంబూరు సుభాని కాలనీల్లో త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రతి పేదవాడి కడుపులు నింపే అన్నా క్యాంటిన్లను ఆగస్టు 5 లోపు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కోరారు. కలెక్టరేట్ నుంచి 3 బొమ్మల సెంటర్ వరకు ఉన్న బిటి రోడ్డుకు అత్యవసరంగా ప్యాచ్ వర్కులు నిర్వహించాలని అధికారులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు.

మున్సిపల్ అధికారులు మరియు విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయంతో ప్రజాసమస్యలు పరిష్కరించాలన్నారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ఉద్యానవనాలపై ఏ మాత్రం నిర్లక్ష్యం తగదని, ఉద్యోగ నగర్, గుజ్జనగుండ్ల పార్కులలో ప్రధాన సమస్యల పై చర్చించారు. వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు కాలువల్లో నుండి తొలగించిన వ్యర్థాలను అదే రోజు తొలగించాలని, మ్యాన్ హెూల్స్‌పై దృష్టి పెట్టాలన్నారు.అధికారులు ప్రజానిధులందరూ కలిసి గుంటూరు నగరాన్ని సుందరీకరించు కుందామన్నారు. ఈ సమీక్షలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గోరంత చేసి కొండంత చెప్పుకుంటున్నారు..

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మహానాడు:

గోబెల్స్ బతికి ఉంటే వీళ్ల ప్రచారం చూసి చచ్చి పోయేవాడు. గత ప్రభుత్వం మీద రాళ్ళు వేస్తూ గోరంత రుణమాఫీ చేసి కొండంత చెప్పుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేపల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రుణ మాఫీకి ఎలాంటి నిబంధనలు గత మా ప్రభుత్వం పెట్టలేదు. 2014 లో 16 వేల కోట్లు మేము ఖర్చు పెడితే ఇవ్వాళ 6 వేల కోట్లు ఖర్చు కావటం ఏంటి. ఆంక్షలతో రైతుల సంఖ్యను తగ్గించటం వల్లే ఆరు వేల కోట్లు అయింది. రుణ మాఫీతో కాంగ్రెస్ నేతల్లో ఆనందం ఉంది...రైతులు మాత్రం ఆందోళనలో ఉన్నారు. ఆరు వేల కోట్లతో రుణ మాఫీ అంటూ రైతు బంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

మేము చెప్పిన లెక్కలు తప్పయితే అసెంబ్లీలో చర్చించటానికి మేము రెడీ. ఖమ్మం జిల్లాలో రైతు ఆత్మహత్య చేసుకుంటే ముగ్గురు మంత్రులు ఉన్నా పట్టించుకోలేదు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామాలకు ఎప్పుడూ భయపడలేదు. ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణ మాఫీ, ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తారు. రేవంత్ రెడ్డి కొండంగల్ ఓడితే రాజీనామా చేస్తా అన్నారు....చేశారా అని ప్రశ్నించారు.

# కంచర్ల నాగరాజుకు ఫార్మకాలజిలో పీహెచ్‌డీ




గుంటూరు, మహానాడు:

గుంటూరుకు చెందిన కంచర్ల నాగరాజు ఫార్మకాలజీలో పీహెచ్ డీ అందుకున్నారు. చెన్నైలోని శ్రీరామచంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుంచి నాగరాజు ఎవల్యూషన్ ఆఫ్ న్యూరో సైక్రాటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ మెద నొలిక్ ఎక్స్ట్రాక్ట్ ఆఫ్ క్రైటీరియా అరకులేటా ఇన్ బిహేవిరియల్ మోడల్స్ ఆఫ్ మైస్ అనే సబ్జెక్టు మీద రీసెర్చ్ చేసినందుకుగాను పీహెచ్ డీ ప్రధానం చేశారు.

ఈ థిసెస్‌కు గైడుగా రామచంద్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మకాలజీ ఆచార్యులు డాక్టర్ అనూష గైడ్‌గా వ్యవహరించారు.

ఈ సందర్భంగా పీ హెచ్ డీ అందుకున్న నాగరాజును పలువురు ప్రొఫెసర్లు, అధ్యాపకులు, తోటి స్కాలర్స్ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అభి నందించారు.

# కోడికత్తి కేసు డుమ్మా కోసమే వినుకొండకు?

- శుక్రవారం ఎన్ఐఏ వాయిదాకు వెళ్లని జగన్
- దానికి డుమ్మా కొట్టి వినుకొండకు పయనం
- జగనుకు కోర్టుల మినహాయింపుల మేళా
- సీఎంగా లేకపోయినా కోర్టుకు వెళ్లరా?
- కోర్టుల దొడ్డమనసుపై విమర్శలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్‌కు రాజకీయాల్లో పెద్దగా పూర్వానుభవం లేకపోయినా.. 'ఇతర' విషయాల్లో మహా ముదురన్న కితాబు ఉంది. అంటే వ్యాపారాలు, కోర్టు వ్యవహారాలూ వంటివన్నమాట. అందుకే ఆయన దేశంలోని అందరి సీఎంలకంటే ధనవంతుడయ్యారు. పదేళ్ల నుంచి విజయవంతంగా బెయిల్‌పై తిరుగుతూ, ఒక్కసారి కూడా కోర్టు విచారణకు హాజరుకాకుండా దర్జాగా ఉన్నారు. అది ఆయనపై కోర్టులకు ఉన్న దొడ్డమనసన్నది మేధావుల ఉవాచ.




ఎందుకంటే.. జగన్ వినుకొండ ఓదార్పు యాత్రకు వెళ్లిన రోజు, ఆయన ఎన్ఐఏ కోడికత్తి కేసు విచారణ సందర్భం. పోనీ ఆ కోర్టు ఏ హైదరాబాద్‌లోనో, ఏ ఢిల్లీలోనే లేదు. పక్కనే ఉన్న బెజవాడలోనే ఉంది. జగన్ ఉంటున్న తాడేపల్లికి ఆ కోర్టు పదినిమిషాల దూరం. అప్పుడంటే జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి. అప్పుడు తాను రాష్ట్రాన్ని ఉద్ధరించే పనిలో ఉన్నందున, కోర్టుకు వచ్చి సాక్ష్యం ఇవ్వడం కుదరదన్నారు. దయగల కోర్టు వారు కూడా దొడ్డమనుసు చూపి, జగన్‌ను చూసీచూడనట్లు వదిలేసింది. సరే.. అది జగన్‌కు ఉన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ అనుకోండి. అది వేరే విషయం.

బాబు సీఎంగా ఉన్నకాలంలో వ్యవస్థలను మేనేజ్ చేయడంలో మొనగాడని విమర్శించిన జగన్.. తాను సీఎం అయిన తర్వాత అదే వ్యవస్థలను ఎలా మేనేజ్ చేయాలో.. ఎవరితో ఎలా మేనేజ్ చేయించాలో.. అందుకు 'ధర్మ'రాజులను ఎలా నియమించాలన్న అంశంలో మాస్టర్‌డిగ్రీ సంపాదించారు. 'ధర్మ'రాజులతో తిరుపతి వెంకన్న లడ్లు, ఢిల్లీకి టన్నుల కొద్దీ పంపించి లాబీయింగ్ చేయించిన జగన్ మొనగాడి బుర్రను మెచ్చుకోవలసిందే.

చివరాఖరకు తాను ఏ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ కుటుంబాన్ని వేధించారో, నోవాటెల్ సాక్షిగా భార్యతో సహా.. అదే ఎన్వీ రమణతో గంటన్నర సేపు భేటీ వేసిన జగన్ బుర్ర మ్యూజియంలో పెట్టాల్సిందే. ఆ భేటీ కోసం ఆయన పడ్డ కష్టం. ప్రయోగించిన 'గంధర్వుల' శ్రమదానం గురించి ఎంత చెప్పినా తక్కువే. మేనేజ్‌మెంట్ అనేది ఒక ఆర్టు. అంటే ఒక జడ్జిగారి ఇంట్లో పెళ్లికి వెళ్లి ఆయనకు రెండుకోట్ల ఖరీదైన వాచీని ఇచ్చేందుకు 'ధర్మ'రాజుల ద్వారా ప్రయత్నించిన ఆ ఆర్టు ముందు ఎవరైనా దిగదుడుపే.

ఇప్పుడు ఎన్ఐఏ కోర్టుకు డుమ్మా కొట్టిన జగన్, వినుకొండ ఓదార్పు యాత్రకు వెళ్లారంటే.. ఆయన ధైర్యాన్ని మెచ్చుకోవల సిందే. ఒకవేళ ఆబ్సెంట్ పిటిషన్ వేశారంటే, కోర్టు నిస్సహా యతను చూసి జాలిపడాల్సిందే.

"విజయవాడలోనే మీరు కోర్టుకు ఎందుకు హాజరుకారు? మీరిప్పుడు సీఎం కాదు. కాబట్టి అక్కడ మీరు వెలగబెట్టే రాచకార్యాలేవీ లేవు కాబట్టి, తక్షణం కోర్టుకు రండ"ని కన్నెర్ర చేయాల్సిన కోర్టు కూడా, జగనన్నపై బోలెడంత సానుభూతి ప్రదర్శించినందుకు కోర్టుకు వేనవేల దండాలు.

# షేమ్ టు షేమ్... అచ్చం అప్పటి లాగానే!


భోగాది వేంకట రాయుడు

నిరంకుశత్వంగా ప్రభుత్వం.....
పోలీసుల ప్రేక్షక పాత్ర....
మా కార్యకర్తల పై దాడులు......
పోలీసుల చూస్తున్నారు...
కబడ్దార్.... తేలుస్తా మీ సంగతి....
చెడిపోయిన కారు ఇచ్చారు....
మీ పోలీసులు మమ్ముల్ని ఏమీ చెయ్యలేరు...
ప్రజలు చూస్తున్నారు....
ఏమిటీ... ఈ డైలాగులు ఎక్కడో విన్నట్టు ఉన్నాయా?
అవును.వినీ వినీ బాగా అరిగిపోయినయ్.
రాష్ట్రం లో ప్రభుత్వానికి సారధ్యం వహించే వారు మారారు కానీ, ప్రతిపక్షాలు వాడే భాషలో మార్పేమీ లేదు.
షేమ్ టు షేమ్. అదే భాష. ప్రభుత్వం పై అవే ఆరోపణలు....

కాకపోతేబీ అప్పటికీ, ఇప్పటికీ ఒక తేడా కనిపించింది. పాత జమానాలో ప్రతిపక్షాలు చేసే ఆక్రందనలు అరణ్య రోదనంగా మిగిలి పోయేవి. ప్రభుత్వం వైపు నుంచి వివరణ గానీ, స్పందనం గానీ, చలనం గానీ ఉండేవి కావు. వారు వేరే రోజువారీ పనుల్లో బిజీగా ఉండేవారు. అందుకని,అసలు పట్టించుకునే నాథుడే ఉండేవారు కాదు. పైపెచ్చు ఏ పేర్ని నాని నో, కొడాలి నాని నో, ఆర్కే రోజా నో, అంబటి రాంబాబో తాపీగా జోకులు వేసేవారు.

నిన్న జగన్ వినుకొండ వెళ్లారు, తమ పార్టీ లో చురుకైన ఒక యువకుడి హత్య సంబంధిత కుటుంబాన్ని "ఓదార్చ" డానికి.

ఆ సందర్భంగా, వీలైనంత హడావుడి చోటు చేసుకుంది. ఏమిటీ హత్యాకాండ అంటూ ఆయన తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. తనకు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం సమకూర్చలేదని, సరైన భద్రత సమకూర్చలేదని, తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతుంటే, పోలీసులు ప్రేక్షకుల్లాగా చూస్తూ ఉండి పోయారంటూ జగన్ గ్రూపు మీడియా....ఓ ఇదై పోయింది.

అయితే, ప్రభుత్వం ఈ ఆరోపణలను తుంపులు తుంపులుగా ఖండించింది. జగన్ కు కండిషన్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్నే సమకూర్చామని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాకపోతే, జగనే.... ఆ వాహనం ముందు ఉన్న వాహనం లోకి ఆయన మారారు అని ప్రభుత్వం పేర్కొంది. ఇక సెక్యూరిటీ విషయానికి వస్తే జెడ్ ప్లస్ కేటగిరీకి ఎంత భద్రత సమకూర్చాలో అంతా సమకూర్చామని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

అయితే, ఈ "వినుకొండ ఓదార్పు " ను బట్టి, ప్రభుత్వానికి (అంటే ప్రభుత్వ సారధులకు) ఒక విషయం స్పష్టంగా తెలియాలి.

జగన్, ఇక ప్రతి హత్యకూ పరామర్శ కు, అవకాశం ఉన్న మేరకు-ఈ ఐదేళ్లు వెడతారు. "కార్యకర్తలు" భారీగా పోగవ్వడానికి, పూనకం వచ్చినట్టుగా ఊగిపోవడానికి, యంత్రాలలో పిస్టన్ లో ముందుకూ, వెనకకూ ఫాస్ట్ గా తిరిగినట్టు గా..... పోగయ్యే "కార్యకర్తలు " చేతులు మెకానికల్ గా ఊపడానికి కావలసిన ఏర్పాట్లు ముందుగానే జరిగిపోతాయానే ఆరోపణలకు సైతం కొదువ ఏమీ లేదు కదా!

2008 రోజులలో.... జగన్ పబ్లిక్ లైఫ్‌లో లేరు. ముఖ్యమంత్రిగా వై ఎస్ రాజశేఖర రెడ్డే తెరపై ఉన్నారు. జగన్ అప్పుడు వ్యాపార వ్యాపకాలలో తలమునకలుగా బెంగళూరులో బిజీగా ఉండేవారు.

కాకినాడ ప్రస్తుతం మాజీ ఎంఎల్ఏ గా ఉన్న ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి...., చాలా ముందు చూపుతో,జగన్ ను కాకినాడ తీసుకు వచ్చారు. అప్పటికి ఆయన.... రాజకీయంగా ఏమీ కాదు. కానీ ఆయనకోసం చంద్రశేఖర రెడ్డి ఒక " రోడ్ షో" ఏర్పాటు చేశారు. రోడ్డుకు అటూ ఇటూ జనం క్రిక్కిరిసి పోయారు. జగన్ పెట్టే ప్రతి దణ్ణంతో జనం ఊగిపోయారు. చప్పట్లతో పూనకానికి లోనయ్యారు. పూల దండలు ఆయన కారు పైకి విసిరేశారు. నొప్పెట్టేదాకా చేతులు ఊపుతూనే ఉన్నారు.

ఏమిటీ పూనకం.... ఏమిటీ జన సందోహం... ఏమిటీ



చప్పట్లు..... ఏమిటీ చేతులూపుడు.... అంటూ మాములు జనం, రాజకీయాల్లో ఉన్నవారు కూడా బిత్తర పోయారు.

అయితే ఆ "రోడ్ షో"కు ఆ రోజుల్లోనే ఆరు కోట్లయిందని జనం చెవులు కొరుక్కున్నారు.

ఇప్పుడు రేట్లు బాగా పెరిగినయ్ కూడా.

అందువల్ల, ప్రభుత్వం... ఈ అయిదేళ్లు (అప్పుడే ఓ నెలయి పోయింది )"ఇలాటి " ఓదార్పులకు, చేతులూపుడుకు, పూనకాలకు, ఆరోపణలకు, నెగటివ్ ప్రచారానికి సిద్ధమై ఉండాలి.

అవతల వందల, వేల, లక్షల కోట్లు ఉన్నాయ్.

అవి ఉన్నవారు బీ అందులో వెయ్యో వంతు బయటకు తీస్తే మొత్తం రాష్ట్రం అంతా పూనకం తో ఊగిపోతుంది. చేతులు ఊపుతుంది. చప్పట్లు, ఈలలు, అరుపులు – కేకలతో గగ్గోలు ఎత్తిపోతుంది.

తట్టుకోగలిగిన పరిస్థితి పాలకులకు ఉన్నది అని అనిపించడం లేదని కొందరు రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

మరి, తట్టుకోలేక పోతే.... ఏమిటీ మార్గం. తెలిసిన వారిని అడగాలి. తెలిసిన వారు లేకపోలేదు. ప్రభుత్వ సారధ్య భాధ్యతలు చూస్తున్నవారు.... మీన మేషాలు లెక్కించుకుంటూ కూర్చుంటే కూర్చున్నట్టే ఉంటుంది.

# జగన్ శవరాజకీయాలు సిగ్గుచేటు : ఎమ్మెల్యే జీవి

వినుకొండ,మహానాడు:

వ్యక్తిగత కక్షలు నేవద్దంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన హత్యకు రాజకీయరంగు పులిమి శవ రాజకీయాలు చేయటం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి సిగ్గుచేటని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయినప్పటి నుండి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని జీవి విమర్శించారు. రాష్ట్రంలో ఏమి జరిగిందని రాష్ట్రపతి పాలన పెట్టాలంటూ జగన్ రెడ్డి మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదన్నారు.

వైసిపి పాలనలో గాడి తప్పిన శాంతి భద్రతలను టిడిపి ప్రభుత్వం కాపాడు తుందన్నారు. 23 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హెూదాపై, పోలవరం ప్రాజెక్టుపై, అమరావతి రాజధానిపై ఢిల్లీలో మాట్లాడని జగన్ రెడ్డి నేడు ఢిల్లీలో దీక్షలు చేస్తానని చెప్పడం తన అవివేకానికి నిదర్శనం అన్నారు. హంతకుడు జిలాని, మృతుడు రషీద్ ఇద్దరు గతంలో మీ పార్టీకి చెందిన వారేనని, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు పిఎస్ ఖాన్ వర్గీయులు అన్నారు. వారి మధ్య జరిగిన వ్యక్తిగత ద్వేషాలు ఘర్షణల నేపథ్యంలో విడిపోవటం పిఎస్ ఖాన్ రషీదుకు మద్దతు ఇవ్వటం, అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వార్థం కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడి జిలాని కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడం వలన ఇంతటి దారుణం జరిగిందన్నారు. రషీద్ హత్య ముమ్మాటికి పిఎస్ ఖాన్, బ్రహ్మనాయుడు పాపాలేనన్నారు. రెండేళ్ల క్రితం జిలాని ఇంటిపై రషీద్ వర్గీయులు దాడి చేసి కుటుంబ సభ్యులను గాయపరిచి, బుల్లెట్ మోటార్ సైకిల్‌ని దగ్ధం చేస్తే పోలీసులు కేసు కట్టకుండా బొల్లా బ్రహ్మనాయుడు అడ్డుకోవడం, తదుపరి జిలానిపై కొన్ని కేసులు బనాయించడం వలన ఇలా జరిగిందని ఇందుకు మీ పార్టీ నే ప్రధాన కారణమని అన్నారు.

వాస్తవాలను తెలుసుకోకుండా మాజీ సీఎం హెూదాలో జగన్మోహన్ రెడ్డి టీడీపీపై బురద చల్లడం దుర్మార్గమన్నారు. రషీద్ హత్యకు కారకులు బ్రహ్మనాయుడు, ఖాన్ అని అందుకు బాధ్యత వహిస్తూ జగన్మోహన్ రెడ్డి వినుకొండ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో జల్లయ్య, చంద్రయ్య, నరసరావుపేటలో ఇబ్రహీం ఇలా ఎంతోమంది వైసిపి గుండాల చేతిలో హత్యకు గురైతే జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు.

వైసీపీ పాలనలో దుర్మార్గాలను ప్రోత్సహించడం వలన ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. పెనుకొండలో హత్య




జరిగిన వెంటనే నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని, నిందితులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తల వ్యవహరించిన రవిశంకర్ రెడ్డికి వత్తాసు పలకడం జగన్ రెడ్డి నీతిమాలిన చర్యకు నిదర్శనం అన్నారు. ఐదేళ్ల పాలనలో అనేక హత్యలు, అమాయకులపై దౌర్జన్యాలు దుర్మార్గాలు దళితులపై దాడులు జరిగితే స్పందించని జగన్మోహన్ రెడ్డి ఇద్దరు వ్యక్తిగత కక్షలో చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చి శవ రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు.

మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అసత్యాలు మాట్లాడటం బాధాకరమన్నారు. వినుకొండలో రౌడీ షీటర్ పిఎస్ ఖాన్ దగ్గర పని చేసిన ఇద్దరు రౌడీషీటర్లే రషీద్, జిలానీలు అని అన్నారు. వారి వ్యక్తిగత కక్షల నేపథ్యంలో జరిగిన హత్యకు రాజకీయాలకు పులమడం దుర్మార్గమన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 20, జులై 2024



## గట్టిగా సూసేకీ సౌండ్

సూసేకి.. అగ్గిరవ్వ మాదిరే ఉంటాడే నా సామి.. మెత్తాని పత్తి పువ్వులా మరి సంటోడే నా సామి.. అంటూ సాగే పుష్ప-2 మూవీలోని సాంగ్ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా.. ఇప్పటికీ ఆ పాటకు రీల్స్ కనిపిస్తూనే ఉన్నాయి. సాంగ్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక జోడీగా వేసిన స్టెప్పులు ప్రతి జంటక కొత్త అండ్ స్పెషల్ డ్యాన్స్ మూవ్ అందించిందని కచ్చితంగా చెప్పాలి. ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ లిరిక్స్‌కు రాక్ స్టార్ దేవి శ్రీప్రసాద్ అద్భుతమైన మ్యూజిక్ అందించారు.


పుష్ప మూవీలోని శ్రీవల్లి పాట ఎలాంటి హిట్ అయిందో.. సూసేకి సాంగ్ కూడా అలాంటి రెస్పాన్సే అందుకుంది. మెలోడీ క్వీన్ శ్రేయా ఘోషల్ పాడిన ఆ పాట బీట్.. ప్రతి ఒక్కరు లేచి స్టెప్పులేసేలా ఉంది. గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బన్నీ, రష్మికతో ఆయన వేయించిన స్టెప్పులు కొన్నాళ్ల పాటు గుర్తుండిపోవడం పక్కా. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీలో రిలీజ్ అయిన సూసేకి సాంగ్.. సోషల్ మీడియాలో ఇప్పటికీ అలరిస్తోంది. ఇప్పటి వరకు 175 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కించుకుంది. అందులో తెలుగు వెర్షన్ నుంచే 100 మిలియన్ల వ్యూస్ రావడం గమనార్హం. పుష్ప 2 దే ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప మాస్ బీట్ తో అలరించగా.. సూసేకి సాంగ్ మాత్రం మెలోడీ లవర్స్‌ను ఓ రేంజ్‌లో కట్టిపడేసిందనడంలో డౌట్ అక్కర్లేదు. అల్లు అర్జున్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పుష్ప - 2 సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్ కు వచ్చిన బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ ను దృష్టిలో పెట్టుకుని గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై సంయుక్తంగా రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ గురించి ఇటీవల రకరకాల వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ అవేం నిజం కావని క్లారిటీ వచ్చేసింది.

## ‘యావరేజ్ స్టూడెంట్ నాని’ నుంచి పాట



టాలీవుడ్‌లో ట్రెండ్ మారింది. ఆడియెన్స్ టేస్ట్‌కు తగ్గట్టుగా సినిమాలు వస్తున్నాయి. పెద్ద హీరోల చిత్రాలను సైతం ప్రేక్షకులు తిరస్కరిస్తున్నారు. కంటెంట్ ఉంటే చిన్న చిత్రాలను నెత్తిన పెట్టుకుంటున్నారు. అందుకే టాలీవుడ్ మేకర్లు కొత్త కథలు, కాన్సెప్టుల మీద ఫోకస్ పెడుతున్నారు. ఈ క్రమంలోనే దర్శకులు హీరోలుగా.. హీరోలు దర్శకరచయితలుగా మారుతున్నారు. మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఈ దర్శకుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్దమయ్యారు. ‘యావరేజ్ స్టూడెంట్ నాని’ అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన కాన్సెప్ట్ పోస్టర్, మోషన్ పోస్టర్.. ఫస్ట్ లుక్ పోస్టర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కూల్ అప్డేట్‌ను ఇచ్చారు. బయట ఉన్న కూల్ వెదర్‌కు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా, హాయినిచ్చేలా సాగే ఓ మెలోడీ పాటను వదిలారు. సారా సారా అంటూ సాగే ఈ పాటను శివకృష్ణచారి ఎర్రోజు రచించగా.. పద్మలత, అనుదీప్ దేవ్ ఆలపించారు. కార్తిక్ బి కొడకండ్ల ఇచ్చిన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

## డార్లింగ్‌కి వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది : హీరో ప్రియదర్శి



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ‘డార్లింగ్’. అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ప్రిమియర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది, శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనతో డార్లింగ్ ఘన విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్ లో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. నిన్న శ్రీరాములు థియేటర్, ట్రిపుల్ ఏ లో ప్రిమియర్స్ హౌస్ ఫుల్ షోస్ చూసిన తర్వాత చాలా మంచిగా అనిపించింది. క్రౌడ్ రెస్పాన్స్ అదిరిపోయింది. కామెడీ, ఎమోషన్స్ కి అద్భుతంగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా చూసిన మా అమ్మగారు క్లాప్స్ కొట్టడం చాలా ఆనందంగా అనిపించింది. మనఇంట్లోనే మనం చేసిన వర్క్ కి ఆలాంటి అప్రిషియేషన్ వస్తే ఆ సంతోషం వేరుంటుంది. విమెన్ ఆడియన్స్ చాలా కనెక్ట్ అయ్యారు. సినిమా చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు. అందరి నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. రానున్న రోజుల్లో ఫ్యామిలీ ఆడియన్స్ అంతా థియేటర్స్ కి డార్లింగ్ చూడాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూడదగ్గ సినిమా. తప్పకుండా థియేటర్స్ కి వచ్చి డార్లింగ్ చూసి ఎంజాయ్ చేయండి. హ్యాపీ డార్లింగ్ డే. థాంక్ యూ’ అన్నారు.



## ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్ అవార్డ్ అందుకోనున్న రామ్ చరణ్

ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ఐఎఫ్ఎఫ్ఎం 15 ఎడిషన్‌కు గెస్ట్ ఆఫ్ హానర్ అవార్డును గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అందుకోనున్నారు. మెల్‌బోర్న్‌లో జరగనున్న ఈ ఇండియన్ సినీ అవార్డులకు రామ్ చరణ్ తన స్టార్ పవర్‌ను జోడించటం అనేది ఆసక్తికరంగా మారింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో భారీ విజయాలను దక్కించుకుని రామ్ చరణ్ ప్రేక్షకుల మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని దక్కించుకున్నారు. ఐఎఫ్ఎఫ్ఎమ్ అనేది ఆస్ట్రేలియాలోని విక్టోరియన్ రాష్ట్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే అధికారిక చలనచిత్రోత్సవం. ఈ వేడుకలు 15-25 ఆగస్టు 2024 వరకు జరగనున్నాయి. రామ్ చరణ్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను సృష్టించటమే కాదు, అందులోని ‘నాటు నాటు..’ పాటకు ఆస్కార్ అవార్డును సొంతం చేసుకుంది. ఇది ఇండియన్ సినిమాకు ఎంతో గర్వ కారణంగా నిలిచింది. ఇది రామ్ చరణ్‌కు విజయాన్ని అందించటంతో పాటు భారతీయ సినిమాపై తిరుగులేని ప్రభావాన్ని చూపించింది. అలాగే రామ్ చరణ్‌కు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు దక్కింది. ఇండియన్ సినిమాల్లో లెజెండ్రీ నటుడైన చిరంజీవి తనయుడిగా రామ్ చరణ్ ఇప్పుడు తనదైన ముద్ర వేశారు. ఆయన ఇండియన్ సినిమాకు చేసిన కృషి అసాధారణమైనది.


## ‘రాబిన్‌హుడ్’ నుంచి ఏజెంట్ జాన్ స్నోగా రాజేంద్ర ప్రసాద్

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ ‘రాబిన్‌హుడ్’. శ్రీలీలా హీరోయిన్ గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ బర్త్ డే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా బర్త్ డే విషెస్ అందిస్తూ రాబిన్‌హుడ్ లో ఆయన ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. ఏజెంట్ జాన్ స్నో అకా జనార్ధన్ సున్నిపెంట గా ఆయన క్యారెక్టర్ ని పరిచయం చేశారు. ఏజెంట్ గెటప్ లో ఆయన కనిపించడం చాలా ఇంట్రస్టింగా వుంది. ఇందులో ఆయన క్యారెక్టర్ చాలా క్రూసియల్ అండ్ ఎంటర్ ఎంటర్ టైనింగ్ గా వుండబోతోంది. రాబిన్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది.



## ఆగస్టు 15న “తంగలాన్”

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ “తంగలాన్” రిలీజ్ డేట్ ను ఈరోజు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. “తంగలాన్” చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. “తంగలాన్” సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. రీసెంట్ గా రిలీజ్ చేసిన “తంగలాన్” సినిమా ట్రైలర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే ‘మనకి మనకి..’ లిరికల్ సాంగ్ కూడా ఛాట్ బస్టర్ అయ్యింది. రిలీజ్ చేసిన ప్రతి కంటెంట్ కు మంచి రెస్పాన్స్ రావడం “తంగలాన్” మూవీ మీద ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. “తంగలాన్” ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతిని కలిగించనుంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144